కర్నూలు | నంద్యాల
వార్త
8 అక్టోబర్ , 2024 మంగళవారం పేజీలు 4

# శ్రీశైల మల్లన్న క్షేత్రం భక్తులతో.. కిటకిటా..!



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్07, ప్రభాతవార్త**

అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం సోమవారంనాడు భక్తులతో క్యూలైన్లన్నీ కిటకిటాలాడింది. భక్తులతో శ్రీగిరిక్షేత్రమంత జనసందోహంతో నిండుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలంకు తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్నీ వాహనాలతో కిక్కిరిసిపోయాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తిశ్రద్దలతో ముందుగా తమ మొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. ఈ నేపధ్యంలోనే ఆలయ పురవీదులన్నీ భక్తుల సందడి నెలకో ంది. దసర మహోత్సవాలు శ్రీగిరిలో జరుగుతున్న క్రమంలో వరుసగ సెలవులు రావడంతో భక్తుల రద్ది మరింత పెరిగింది. ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్లన్నీ నిండిపోవడంతో మల్లన్న దర్శనం గంటల తరబడి భక్తులు వేచిఉంటున్నారు. ఎక్కడ చూసి భక్తులు కిక్కిరిసిపోయారు. మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేసారు. అదే విధంగా భక్తుల ఏర్పాట్లపై దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు ఆదికారుల నుండి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో సమాచారం అడిగి తెలుసుకుంటున్నారు.

# స్మశాన వాటికలకు.. స్థలాలు అన్వేషించండి

**: 200రోజుల ప్రణాళిక లక్ష్యాలను సిద్దం చేయండి**

**నంద్యాల, అక్టోబరు 7,ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల జిల్లాలో అన్ని గ్రామాల్లో స్వశాన వాటికలకు స్థలాల సమస్య ఉందని రెవెన్యూ అదికారులు ప్రత్యేక దృష్టి సారించి స్థలాలను అన్వేషించి నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అర్డిఓలు తమహశీలుదారులను అదేశించారు. సోమవారము కలెక్టరేట్ లోని సెంటినరీ హాల్లో ప్రజా సమస్యలు పరిష్కర వేదికలలో బాగంగా జిల్లా అదికారులు మండల స్థాయి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేసి విష్ణుచరణ్, అర్‌డిఒ పద్మజ, స్పెషల డిప్యూటి కలెక్టర్లు జిల్లా అదికారులు మండల స్థాయి అదికారులు తదితరులు పాల్గొన్నారు. వారిన ఉద్దేశించి కలెక్టరు మాట్లాడుతూ స్వవాన వాటికల స్థల కేటాయింపుపై 2023 సంవత్సరములో స్పెషల్ డ్రైవ్ నిర్వహించినప్పటికి ప్రతి మండలంలో స్వశాన వాటికల స్థల సమస్య ఉందని మండల తహశీలుదారు అర్డిఓలు ప్రత్యేక దృష్టితో స్థలాలను అన్వేషించి గ్రామాల వారీగా నివేదికలు ఇవ్వాలని అదేశించారు. స్వశాన వాటికల స్థల సమస్యలవల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పత్రికల్లో ప్రతికూల వార్తలు వస్తున్న నేపద్యములో పుణ్యకార్యంగా బావించి ప్రాదాన్యతాంశముగా స్థలాలను అన్వేషించి గ్రామాల వారిగా నివేదికలు అందచేయాలన్నారు. పెండింగులో ఉన్న

2లో



# స్కందమాత అలంకారంలో.. అమ్మవారు

**: శేషవాహనంపై శ్రీస్వామిఅమ్మవార్లు కనువిందు**



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్07, ప్రభాతవార్త**

దసర మహోత్సవాలలో భాగంగా ఐదవ రోజైన సోమవారంనాడు ఉదయం అమ్మ వారికి ప్రాతకాల పూజలు, విశేషకుంకు మార్చనలు, నవావరణార్చనలు, జపానుష్టానాల ు, పారాయణలు, సూర్యనమస్కారములు, చండీ హోమం, పంచాక్షరి, భ్రామరి, బాల జపాను ష్టానములు, చండీపారాయణ, చతుర్వేద పారాయణలు, కుమారి పూజలు జరిపించ బడ్డాయి. అనంతరం రుద్రహోమం, రుద్రయా గాంగజపములు, రు ద్రపారాయణలు జరిపించ బడ్డాయి. అదే విధంగా ఈ సాయంకాలం జపములు, పారాయణలు, నవావరణార్చన, కుంకుమార్చన, చండీహోమం జరిపించ బడ్డాయి. రాత్రి 9.00గంటల నుండి కాళరాత్రిపూజ, అమ్మవారి ఆస్థాన సేవ, సువాసినీపూజలు జరిగాయి.

**కుమారిపూజ:** దసర మహోత్సవాలలో భాగంగా ప్రతీరోజు కుమారి పూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ కుమారిపూజలో రెండుసంవత్సరాల నుంచి పదిసంవత్సరాల వయస్సు ఉన్న బాలికలను పూలు, పండ్లు, నూతన వస్త్రాలను సమర్పించి పూజించడం జరుగుతోంది. కుమారిపూజ నవరాత్రి ఉత్సవాలలో ఒక ముఖ్యమైన సంప్రదాయం.

**స్కందమాత అలంకారంలో అమ్మవారు:** ఈ నవరాత్రి మహోత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారంలో భాగంగా శ్రీఅమ్మవారి ఉత్సవమూర్తిని స్కందమాత స్వరూపంలో అలంకరింపజేయడం జరిగింది. నవదుర్గలలో ఐదవ రూపమైన ఈ దేవి చతుర్భుజాలను కలిగి ఉండి, ఒక చేతిలో స్కందుణ్ణి పట్టుకుని ఉండి, మిగిలిన చేతులలో పద్మాలను, అభయముద్రలను ధరించి ఉంటుంది. ఈమె ఒడిలో బాలుని రూపంలో స్కందుడు (కుమారస్వామి) కూర్చొని ఉంటాడు. స్కందదేవుని జనని కావడం వలన ఈ దుర్గాస్వరూపం స్కందమాతగా ప్రసిద్ది చెందింది. ఈ స్కందమాతను ఉపాసించడం వల్ల స్కందదేవుని కూడా ఉపాసన చేసిన ఫలితం లబిస్తుందని చెబుతారు. ఈ దేవిని ఆరాధించడం వలన సకల కోర్కెలు నెరవేరడమే కాకుండా శాంతి సౌఖ్యాలు లబిస్తాయి.

**శేషవాహనంపై శ్రీస్వామిఅమ్మవార్లు:** ఈ ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు నిర్వహిస్తున్న వాహనసేవలలో భాగంగా సోమవారంనాడు శేషవాహనసేవ జరిపించబడింది. ఈ వాహన సేవలో శ్రీస్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరింపజేసి, శేష వాహనంపై వేంచేవు చేయించి పూజాదికాలు చేయబడ్డాయి. అనంతరం ఆలయ గంగధర మండపం నుండి గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది. శ్రీస్వామిఅమ్మవార్ల గ్రామోత్సవంలో పలు జానపద కళారూపాల ప్రదర్శనలు ఏర్పాటు చేయబడ్డాయి. ఇందులో భాగంగా నాధస్వరం, కేరళ చండీ మేళం, కొమ్ముకోయ నృత్యం, థయ్యం, (సంప్రదాయ నృత్యం) విళక్కు (సంప్రదాయ నృత్యం) స్వాగత నృత్యం, (సంప్రదాయనృత్యం), కోలాటం, రాజభటుల వేషాలు, జానపద పగటి వేషాల ప్రదర్శన, అశ్వ ప్రదర్శన, ఢమురుకం, చిడతలు, శంఖం, అమ్మవారి వేషం, తప్పెట చిందు, డోలు విన్యాసం, వీరభద్ర డోలుకుణిత కన్నడ జాపద కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాది కారి దంతు లూరి పెద్దిరాజు దంపతులు, అధికారులు, అర్చకస్వాములు, వేదపండితులు, భక్తులు, అయా రకాల కళా బృందాలు, పెద్ద సంఖ్యాలో పాల్గొన్నారు.





# కొత్త జిల్లాల ఏర్పాటులో ప్రభుత్వంలో కదలిక..!

- ప్రతిపాదిత జిల్లాల్లో ఆదోనికి ప్రాధాన్యత..
- జిల్లా ఏర్పాటుకు గతంలోనే ఆదోనిపై కసరత్తు..
- ఆదోని ప్రాంతపు వాసులు హర్షం..

**కోసిగి, అక్టోబరు 7, ప్రభాతవార్త**

రాష్ట్రంలో కొత్తగా ఏర్పడే జిల్లాలోతో కలసి మొత్తం 30 జిల్లాల ఏర్పాటు కోసం కూటమి ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది.. ముఖ్యంగా కొత్త జిల్లాల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంలో కదలిక మొదలైంది.. జిల్లాల విభజనలో భాగంగా గతంలోనేఆదోనిని జిల్లా చేయాలని పలువురు రాజకీయ నాయకులు ప్రతిపాదనలు చేసారు.. కానీ అది అప్పట్లో సాధ్యం కాలేదు.. కర్నూలు నుండి నంద్యాలను విభజిస్తూ నంద్యాల జిల్లాగా ఏర్పాటు చేసారు.. దీంతో ఆదోని జిల్లాగా చూడాలన్న ఆదోని ప్రాంత ప్రజల ఆశలు ఆవిరయ్యాయి.. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం జిల్లాలను పెంచేందుకు ప్రతిపాదించింది.. ఈ నేపథ్యంలో ప్రతిపాదిత జిల్లాల జాబితాలో ఆదోని చేరటంతో కర్నూలు పశ్చిమ ప్రాంత ప్రజల్లో ఆశలు చిగురించి కూటమి ప్రభుత్వంపైనమ్మకం మరింత పెరిగిందని చెప్పవచ్చు.. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన సీఎం చంద్రబాబునాయుడు ఆదోని జిల్లా ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చారు.. దీనికి తోడు ప్రజలు కూడా పశ్చిమ ప్రాంత నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించారు.. చంద్రబాబు నాయుడు వాగ్దానంపై నమ్మకం ఉందని జిల్లా ఏర్పాటు ఖాయమని ప్రజలు చెబుతూనే ఉన్నారు.. ప్రస్తుతం ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం, అభివృద్ధి కోసం పలు జిల్లాల ఏర్పాటు అవసరమని అందులో

2లో

# రైతుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే పార్ధసారథి



**ఆదోని, అక్టోబరు 7,ప్రభాతవార్త**

ఆదోని రైతుల సమస్యలను జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి తెలిపారు. సోమవారం కర్నూలులో జిల్లా స్వర్ణాంధ్ర మీటింగ్ కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్‌భాషా, జిల్లా మంత్రి టిజీ భరత్‌ల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఆదోనిలోని పలు సమస్యలను కలెక్టర్, మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్‌యార్డు నందు రైతులు పడుతున్న కష్టాలను కలెక్టర్‌కు వివరించారు. రైతులు కష్టపడి పండించిన వేరుశనగ, పత్తి ఇతర పంటలను యార్డు నందు ఆరబోసిన తర్వాత వర్షాలు రావడంతో రైతులు నష్టపోవడం జరిగిందన్నారు. ఈ మధ్యకాలంలో వర్షాలు ఎక్కువగా రావడంతో మార్కెట్‌యార్డు నందు నీటిలో రైతులు ఆరబోసిన పంట ధాన్యం చాలావరకు కొట్టుకుపోయాయని అన్నారు. స్పందించిన కలెక్టర్ మార్కెటింగ్ అధికారికి ఆదోని వ్యవసాయ మార్కెట్ అభివృద్ధిపై మరియు రైతులు మరొకసారి నష్టపోకుండ రేకుల షెడ్లను, సిసి కాలువలను వెంటనే వేయించాలని తనకు నివేదికను అందించాలని కోరారు. అలాగే పదేళ్ల నుంచి ఆటోనగర్ సమస్యలు కూడా మా దృష్టికి వచ్చాయని కలెక్టర్ తెలిపారు. అది లాంగ్ టర్మ్ కింద రైతులకు పాడిపశువులు కూడా కచ్చితంగా సబ్సీడీ నుంచి అందించాలని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

# ప్రజాసమస్యలు రీఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కారం చూపండి

**- సమస్యల పరిష్కారంపై సిఎం కార్యాలయం నుంచి పర్యవేక్షణ : జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా**



**కర్నూలు విద్య, అక్టోబర్ 7, ప్రభాతవార్తః**

ప్రజలు తమ సమస్యలను మళ్లి మళ్లి రీఓపెన్ చేయకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కారవేదిక" కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టరు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టరు ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. ఈసమస్యలు రీఓపెన్ కాకుండా చూడాలని కలెక్టరు అధికారులను అదేశించారు. పత్తికొండ ఆర్డీఓకు సంబంధించి మూడు, డిఐజికి సంబంధించి మూడు, కర్నూలు ఆర్డీఓకు సంబంధించి ఒకటి, సబ్‌కలెక్టర్ ఆదోనికి సంబంధించి ఒకటి, ల్యాండ్ అండ్ సర్వేకు సంబంధించి ఒకటి, ఎస్డీపిఓకు సంబంధించి ఒకటి. ఆలూరు వ్యవసాయశాఖ సహాయ సంచాలకులకు సంబంధించి ఒకటి, రీఓపెన్ అయ్యాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టరు అయా శాఖల అధికారులను అదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్‌కు సంబంధించి ఆదోని సబ్ కలెక్టరు 13, కర్నూలు ఆర్డీఓ 9, పత్తికొండ ఆర్డీఓకు 2, డిఎస్ఓ 2, హౌసింగ్ 2, బిసి సంక్షేమం 2, వ్యవసాయం 1, ఏఓ కలెక్టరేట్ 1, నైపుణ్య అభివృద్ధి 1, డిపిఓ 1, ఎన్‌సి గూడూరు 1, డిఆర్‌డిఏ పిడి 1, ఆర్‌డబ్ల్యుఎస్ 2, డ్వామా 1, ఐసిడిఎస్ 1, పంచాయితీరాజ్ 1, ఐపిఐఐసి 1 ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయని వీటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టరు అదేశించారు. పిజిఆర్‌ఎస్‌కు సంబంధించి వస్తున్న ఫిర్యాదులపై సిఎంఓ కార్యాలయం నుంచి విశ్లేషణ జరుగుతుందన్నారు. ఏశాఖలో ఎక్కువ శాతం ఫిర్యాదులు వస్తున్నాయి, ఏశాఖలో ఎక్కువ రీఓపెన్ అవుతునా ్నయని లోతుగా విశ్లేషణ జరుగుతున్నందున అధికారులు ఫిర్యాదుల పరిష్కారంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టరు అదేశించారు. రీఓపెన్‌లో రెవిన్యూ రికార్డులు భూ తగాదాలకు సంబంధించి రెక్టిఫికేషన్ అఫ్ ఎంట్రీస్ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని వీటిపై పోలీస్, రెవిన్యూ అధికారులు దృష్టి సారించాలని కలెక్టరు అదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ధరఖాస్తులపై సిఎంఓ కార్యాలయం నుంచి పర్యవేక్షణ చేస్తున్నారని అందువల్ల ఎప్పటికప్పుడు ధరఖాస్తులను చూడడంతో పాటు గడువులోపు రీఓపెన్ కాకుండా పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టరు అదేశించారు. జిల్లాలో కర్నూలు అర్బన్, ఆదోని రూరల్, దేవనకొండ, గోనెగండ్ల, కల్లూరు మండలాల్లో అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని అయా మండలాల తహశీల్దార్‌లు ఫిర్యాదుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టరు అదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టరు డా.బి.నవ్య, డిఆర్వో చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరమైన న్యాయం చేస్తాం

**- ప్రజాఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమానికి 132 ఫిర్యాదులు : జిల్లా ఎస్పీ బిందు మాధవ్**

**కర్నూలు విద్య, అక్టోబర్ 7, ప్రభాతవార్తః**

కర్నూలు కొత్తపేటలోని కర్నూలు టూటౌన్ పోలీస్‌స్టేషన్ పక్కనున్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ బిందు మాదవ్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజాఫిర్యాదుల పరిష్కారం వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాధిదారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి సోమవారం 132 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని కర్నూలు వెంకటరమణ కాలనీకి చెందిన షేక్ షాధిక్, షేక్ తస్లిమా, గుంటూరుకు చెందిన రవిలు కలిసి మాకు బ్యాంక్ అఫ్ బరోడాలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఫేక్ లెటర్స్ ఇచ్చి ఐదు మంది నుంచి రూ.30 లక్షలు తీసుకొని మోసం చేశారని కర్నూలు, బంగారు పేటకు చెందిన దివ్యాంగుడైన మురళీమోహన్ ఫిర్యాదు చేశారు. పెద్దల నుండి వంశపార్యపరంగా వచ్చిన 3 ఎకరాల పొలాన్ని మావదిన సరోజ, రిటైర్డు ఉద్యోగి రత్నస్వామి 3 సెంట్ల స్థలాన్ని అక్రమించుకున్నారని అన్యాయం చేశారని నాకు పొలాన్ని, స్థలాన్ని ఇప్పించేవిధంగా న్యాయం చేయాలని గార్గేయపురంకు చెందిన దివ్యాంగుడైన దేవదానం ఫిర్యాదు చేశారు. కర్నూలు, ఆదోని, గూడూరులలో గ్రూప్-4 ఉద్యోగాలు ఇప్పిస్తామని ముల్లా చాంద్ తాత మధ్యవర్తిత్వం చేసి మాముగ్గురి నుండి రూ.20 లక్షలు తీసుకొని మధుసూదన్ అనే వ్యక్తి మోసం చేశారని ఎమ్మిగనూరు, నందవరంకు చెందిన బాధితులు రాజు, వెంకటప్ప, మురళీలు ఫిర్యాదు చేశారు. ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈసందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ బిందు మాదవ్ హామి ఇచ్చారు. ఈప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టరు చల్లా కళ్యాణి, లీగల్ అడ్వయిజర్ మల్లిఖార్జునరావు, సిఐ శివశంకర్‌లు పాల్గొన్నారు.



# పరిహారము అందని బాదితులకు నగదు పంపిణీ

**నంద్యాల, అక్టోబరు 7,ప్రభాతవార్తప్రతినిధి**

గత అగస్టు మాసములో 30,31వ తేదిలల్లో కురిసన బీరా వర్షాల కారణంగా దెబ్బతిన్న గృహాలకు నష్టపరిమారము అందించామని సాంకేతిక కారణాల వల్ల పరిహారము అందని బాదితులకు నగదును పంఇపనీ చేస్తున్నఉట జిల్లా కలెక్టరు రాజకుమారి వెల్లడించారు. సోమవారము కలెక్టరేట్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కర వేదికలలో బాదితులకు రూలక్ష నగదను బాదితులకు కలెక్టరు అందించారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ అదిక వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలు, గృహాలు పశుసంపద బాదితుల పరిహారానికి సంబందించి బ్యాంక్ ఖాతాల్లో అదార్ అనుసందానముగా కాకపోవడము ఇతర సాంకేతిక కారణాలతో నిదులు జమ కాని 10బంది బాదితులకు నగదు పంపినీ చేసినట్లు కలెక్టరు చెప్పారు. ప్రభుత్వం నష్టపరిహారము అందని బాదితుల అంశాన్ని అత్యంత ప్రసదాన్యతగా తీసుకుని సంబందిత మొత్తాలను కలెక్టరు అకౌంటులల్లోకి జమ చేసి నష్టపరిహాన్ని అందని బాదితులకు అందచేయాలని అదేశించిందన్నారు. ఈ మేరకు అదిక వర్షాలకు దెబ్బతిన్న 331 గృహా బాదితులకు గాను 321 మంది ఖాతాల్లో నిదులు జమ అయ్యాయని మిగిలిన 10మంది బాదితులకు ఒక్కొక్కరికి సదివేలు చొప్పునన లక్షల రూపాయలు నగదు మొత్తాలను పంపినీ చేశామని కలెక్టరు వివరించారు. ఈ పంపినీ కార్యక్రమంలో జాయిట్ కలెక్టరు విష్ణుచరణ్ డిఅర్‌ఒపద్మజ, తదితరులు పాల్గొన్నారు.




# అనారోగ్యంతో చికిత్సపొందుతున్న వారికి ఎల్‌వోసి మంజూరు



**ఎమ్మిగనూరు, అక్టోబర్ 07 ప్రభాతవార్త:**

అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చిక్సిత పొందుతున్న నందవరం గ్రామానికి చెందిన బోయ రవితేజ వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.2లక్షల విలువైన ఎల్‌వోసి, అదేవిధంగా ఎమ్మిగనూరు పట్టణంలోని ముగతిపేటకు చెందిన హరికృష్ణకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.3.50లక్షల విలువైన పత్రాలను బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే బివి.జయనాగేశ్వర రెడ్డి చేతులు మీదుగా అందచేశారు. టిడిపి ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రారంభమైన మాలమల్లేశ్వర స్వామి బన్నిఉత్సవాలు..

**:- భక్తిశ్రద్దలతో కంకణాధారణ కార్యక్రమం**





**ఆలూరు, అక్టోబరు 7,ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్నిఉత్సవాలు ఈ నెల 7వ తేదీ నుండి అక్టోబరు 16వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగుతున్నట్లు దేవరగట్టు ఆలయ కమిటీ సభ్యులు, నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట గ్రామాల కమిటీ నిర్వాహకులు మల్లన్నగౌడ్, డెక్యానాయక్, తిమ్మప్పలు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం నియోజకవర్గంలోని నెరణికి గ్రామంలో శ్రీ మాలమల్లేశ్వర స్వామి దేవాలయంలో ఉన్న ఉత్సవ మూర్తులకు గ్రామపెద్దలు, గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మాలమల్లేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను దేవరగట్టుకు చేర్చారు. దేవరగట్టులోని ఆలయానికి చేరిన ఉత్సవ మూర్తులకు నెరణికి పురోహితుడు రవిశాస్త్రి, ప్రధాన అర్చకుడు గిరిస్వామి, మహేష్‌స్వామి, మల్లయ్యస్వామి తదితరులు గణపతి పూజ, ఆకుపూజ తదితర పూజలు నిర్వహించి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. రాత్రి దేవరగట్టు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తాదుల మధ్య కంకణాధారణ కార్యక్రమం భక్తిశ్రద్దలతో నిర్వహించారు. కంకణాధారణ కార్యక్రమం సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కంకణాధారణ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఆలూరు సిఐ శ్రీనివాసనాయక్ ఆద్వర్యంలో హొళగుంద ఎస్ఐ బాలనరసింహులు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లకు పల్లకిసేవ

**బనగానపల్లె, అక్టోబర్7, ప్రభాతవార్త:**

బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లకు సోమవారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ మేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి, నందిమండపంలో వేంచేపుచేసి ప్రత్యేకపూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో పల్లకి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పల్లకి సేవ అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులకు అర్చకులు అందజేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి డిఆర్‌కెవి ప్రసాద్, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, ఆలయ అర్చకులు మహేష్ శర్మ, సత్యనారా యణ శర్మ, లోకనాథ్ శర్మ, చిన్న, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ప్రవీణ్ శర్మ, ఆలయ సిబ్బంది రమేష్, ప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# స్మశాన వాటికలకు.. స్థలాలు అన్వేషించండి

**(మొదటి పేజీ తరువాయి ) :** 60చెత్త నుండి సంపద తయారీ కేం ద్రాలకు కూడా స్థలాలను గుర్తించి కేటాయింపుకు చర్యలు తీసుకోవాలని కలెక్టరు చెప్పారు. ఏపి సేవా సర్వీసుల కింద 1753 దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల ఎకికి వెళ్లాయని జిల్లా అదికారులు ఎందుకు దృష్టి పెట్టడము లేఉదని కలెక్టరు ప్రశ్నించారు. ప్రజల సమస్యలను పరిసా ్కరించేందుకు వారంలో ఒక రోజు కేటాయించుకుని క్లియర్ చేయాలని అమె సూచించారు రెవన్యూ లో 1208 పోలీసు శాఖలో 184 మున్సిపల్ అడ్మినిస్టేషన్‌లో 90 తదితర శాఖలోపెండింగులో ఉన్న సేవా సర్వీసులను రెండు రెజుల్లో క్లియర్ చేయాలని అమె అదేశించారు. ఏపి సేవా సర్వీసు ద్వారా 540 సర్వీసులను ప్రజలకు అందిస్తున్నామని అలశ్యం చేయకుండా నిర్ణీత కాల పరిమితిలో ప్రజలకు సేవలు అందించాలన్నారు. 200 రోజులకార్యచరణ ప్రణాళిక లక్ష్యాల సాదనపై దసరా పండుగ తర్వాత ప్రతివారం తాను సమీక్షిస్తానని ఇందుకు సంబందించి నివేదికలలో పొందుపరిచిన విదముగా పురోగతి కనబడాలని సూచించారు. అర్‌డబ్యుయస్ పంచాయితీరాజ్ ద్వారా 90 కట్లో రూపాయల పనులకు సంబందించి పరిపాలన ఉత్తర్వులు మంజూరు చేశామని ఈ నెల 14నుండి21 తేదిలోగా రోడ్డు డ్రైనేజితదితర నిర్మాణ పనులకు సంబందించి ప్రజాప్రతినిదులతో శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టాలని అదికారులకు అదేవాలుజారీ చేశారు. పనుల పురోగతి ప్రి బుదవారము తారను సమీక్షిస్తానన్నారు. ఉపాది హామీ కింద ప్రభుత్వంకేటాయించిన నిదులను పిబ్రవరి నెలాఖరుకులోగా ఖరుర్చ చేయాల్సి ఉందని ఇందుకు సంబందించి ప్రతిపాదించిన పనులను వేగవంతము చేయడముతో పాటు లేబర్ మొబిలేషన్నఉ విపరీతముగా పెంచాలని కలెక్టరు యంపిడిఓలు ద్వామా అదికారులను అదేశించారుజ స్వరాంద్ర 2047 దార్శనికరూపకల్పనకు సంబందించి రైతులు విద్యార్థులు స్వయం సహాయక సంఘాలమహిళలు అన్ని వర్గాల ప్రజల నుండి క్యూఅర్‌కోడ్ స్కాన్ ద్వారా అబిప్రయాలు సేకరించాలన్నారు.అన్ని జిల్లాల్లో లక్ష లక్షన్నరకు పైగా ఫీడ్బ్యాక్ సేకరించారని ప్రత్యేక ఫోకస్ పెట్టి చేయించాలన్నారు. రైతులు సాగు చేసుకుంటున్న భూములకు సంబందించి 97శాతము మాత్రమే ఈ పంటనమోదు అయిందని మిగిలిన మూడు వాతముఈ పంట త్వరితగతిన పూర్తి చేసి ఈకేవైసి ప్రక్రియను ముగింపు చేయాలన్నారు. ఇటీవలత కురిసన బారీ వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న సోయాబిన్ పంటనష్ట వివరాలను ఇవ్వాలని కలెక్టరు అదేశించారు. రోజువారి ప్రచురితమయ్యే ప్రతికూల వార్తలపై క్షేత్రస్థాయిల్లో విచారించి సరైన నివేదికలు ఇవా ్వలని కలెక్టరు సూచించారు.

**ప్రజా సమస్యలును నాణ్యతతో పరిస్కారించండి : గైర్హుజరైన అదికారులుకు షోకాజ్ నోటీసులు పిజిఅర్ఎస్‌లో 210 విజ్ఞప్తులు**

ప్రజా సమస్యల పరిసా ్కర కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను అత్యంత ప్రదాన్యాతగా తీసుకుని నాన్యతతో పరిస్కరించాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అదేశించారు. సోమవారము కలెక్టరేట్లఓని సెటినరీ హాల్లోపబ్లిక గ్రీవెన్సు రిడ్రెసెల్ సిస్టం కార్యక్రమంలోకలెక్టరు పాల్గొని వివిద ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచిఅర్జీలను స్వీకరించారు. ఈకార్యక్రమంలో జేసి విష్ణుచరన్ డిఅర్ఓ పద్మజ, స్పెల డిప్యుటి కలెక్టర్లు అదికారులు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిసా ్కర వేదిక ద్వారా వచ్చిన అర్జీలను ప్రలి అర్జీనీ క్షేత్ర స్థాయిలోక్షుణంగా పరిశీలించి నాణ్యతతో పరిస్కారించాలన్నారు.ఎడి వక్స బోర్డు ఇన్ఫెక్టరు ,ఎక్సైజ్ గనుల శాఖ అదికారి స్కిల డెవలప్‌మెంటు ఉపరావానా అదికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలిని డిఅర్ఓ పద్మజను అదేశించారు. పిజిఅర్ఎస్‌కు 90శాతముసమస్యలు రెవెన్యు సంబందించిన భూసమస్యలే అదికమంగా వస్తున్నాయని విఅర్‌వోఅర్ఐ డిటీలు డిజిటల్కఇ ద్వారా వెబ్ ట్యాండ్ లో మారుస్తున్నారన్న అరెపనలు వస్తున్న నేపద్యములోడి పట్టాలు మంజూరు చేసిన వాఈరి వివరాలను సేకరిస్తున్నామని సేర్తు మార్చడానిక మీరేవరని కలెక్టరు ప్రశ్నిస్తూ టైటిల డిక్లేర్ అయితే ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. పోరంబోకు రస్తా స్థలాలపై డిపట్టాఇచ్చిన అదికారులపై క్రమశిక్షణాఈ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఒత్తిడిలకు లోనై నిబందనలను అతిక్రమిస్తే వృత్తికి ప్రమాదం ఏర్పడుతుందని అమె హెచ్చరించారు. ఇటీవల జరిగిన భూబదలాయింపులో నబందనలు అతిక్రమించిన అదికారి మూడగు ఇంక్రిమెంట్లు నిలుపుదల చేశామని కలెక్టరు తెలిపారు.రెవన్యు రికార్డులు మేరకు నిజమైన కక్షిదారులకు చేయాల్సిన పనులపై శ్రద్ద పెట్టి పనులు చేయాలని అమె సూచించారు జగోస్పాడు, శిరువెల్ల, జూపాడుబంగ్లా, ఇతర మండలాల నుండి 210 అర్జీలు అందాయని చెప్పారు.

# కొత్త జిల్లాల ఏర్పాటులో ప్రభుత్వంలో కదలిక..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఏరా ్పటు చేయాలని ప్రతిపాదించింది.. అందులో ఆదోని జిల్లా కూడా చేరింది..దీంతో ఈ ఆదోని జిల్లాలో ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, పత్తికొండ, ఆలూరు ఐదు నియోజక వర్గాలు వస్తాయి..ఈ నియోజక వర్గాలకు చెందిన ప్రజలు ఏదైన జిల్లా అధికారులతో పని ఉంటే సుమారు 110 కిలోమీటర్లు దూరంలో ఉండే కర్నూలు నగరానికి వ్యయ ప్రయాసాలతో వెళ్లేవారు.. మారుమూల గ్రామాల ప్రజలు తిరిగి రావడానికి అవస్థలు పడేవారు..అయితే తమ నియోజకవర్గాలకు కేవలం 30 కిలోమీటర్లు దూరంలో ఉండే ఆదోనిని జిల్లా కేంద్రంగా చేస్తే పనులు చేసుకునేందుకు ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని పలువురు ప్రశంసిస్తున్నారు..ఆదోని జిల్లా ఏర్పాటు విషయంలో ప్రభుత్వంలో కదలిక వచ్చిందని ప్రజలుహర్షం వ్యక్తం చేస్తున్నారు..

# చెంచు గిరిజనుల అభివృద్దే ఎన్‌డిఏ ప్రభుత్వ ఆశయం

**: ఉపాధి, విద్య, వైద్యం అందించే విదంగా కృషి**
**: నాగులూటి చెంచు గూడెంలో గిరిజన కుటుంబాలకు టార్పాలిన్ పట్టాల పంపిణి**
**: ఐటిడిఏ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అందిస్తాం**
**: నల్లమలలో శ్రీశైలం నియోజకవర్గంను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దుతా**
**: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి**



**ఆత్మకూరు, అక్టోబర్07, ప్రభాతవార్త** నియోజకవర్గంలో చెంచు గిరిజనుల అభివృద్ధి కోసం ఎన్‌డిఏ ప్రభుత్వం గూడెలలో నివాసం ఉంటున్న చెంచులకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ఆశయమని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని నాగులూటి చెంచు గూడెంలో ఐటిడిఏ ఇంచార్జీ పిఓ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో టార్పాలిన్ పట్టాల పంపిణి కార్యక్రమానికి ఎంఎల్ఏ ముఖ్య అతిథిగా హజరైయ్యారు. ముందుగా నాగులూటి ప్రభుత్వ పాఠశాలలో మొక్కను నాటారు. అనంతరం చెంచు గిరిజనుల సమస్యలపై గూడెంలో ఉన్న మహిళలతో ముఖాముఖిగా మాట్లాడారు.. అర్హులైన చెంచు గిరిజనుల కుటుంబాలకు టార్పాలిన్ పట్టాలు పంపిణి చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు ముగిసిన్నప్పటికి నియోజకవర్గంలో గిరిజన గూడెలతో పాటు గ్రామాల అభివృద్ధి కోసం రూ.20కోట్ల నిధులతో సీసీ రోడ్లు ఏర్పాటు చేసే విదంగా అభివృద్ధి పథకంలో దూసుకెళ్లే ఘనత ఎన్‌డిఏ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. ఐదేళ్ళ వైసిపి పరిపాలనలో నియోజకవర్గంలో గాడి తప్పిన పాలనగా కొనసాగిందని విమర్శించారు. నియోజకవర్గంలో చెంచు గూడెల అభివృద్ధితో పాటు గిరిజనుల సంక్షేమం కోసం ఉపాధి విద్యా, వైద్యం, మౌళిక సదుపాయాల కల్పించే విదంగా కృషి చేస్తామని అన్నారు. గూడెంలో విద్యుత్, సీసీ రోడ్లు, డ్రైనేజి కాల్వలు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఎన్‌డిఏ ప్రభుత్వం ముందుకు వెళ్తాందని అన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో చెంచు గిరిజనుల అభివృద్ధి కోసం నల్లమల అటవీ ప్రాంతాని పర్యాటక హబ్‌గా తీర్చిదిద్ది గిరిజన జాతికి అన్ని విదాలుగా సహయ సహకరాలు అందిస్తామని భరోసా కల్పించారు. ఆర్వోఎఫ్ ఆర్ క్రింద మంజూరైన భూములకు విద్యుత్ మోటర్లు, ఉపాధి హామీ పథకం క్రింద పనులు రైతులుగా సాగు చేసుకునే విదంగా చెంచు గిరిజనుల పొలాలకు ఆయిల్ ఇంజనులు, మోటరుల పొలం చుట్టు కంచె వేసే విదంగా అధికారులు చొరవ తీసుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు మేనేజర్ కేజి.నాయక్, టెక్నికల్ అసిస్టెంట్ కిషోర్‌కుమార్, టిడిపి సీనియర్ నాయకులు శ్రీశైలం మాజీ ట్రస్టు బోర్డు చైర్మన్ వంగాల శివరామిరెడ్డి, వ్యవసాయ సలహ మండలి మాజీ చైర్మన్ కొండలరావు, బంజార హక్కుల రాష్ట్ర సంఘం నాయకులు టిడిపి నాయకులు ఆర్.రవీంద్రనాయక్, మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, వెంకటాపురం మహనంది రాజేంద్రారెడ్డి, లక్ష్మిరెడ్డి, నాగులూటి మాజీ సర్పంచ్ దరగయ్య, బాబు, ఎమార్పీఎస్ నాయకులు దరగయ్య, మాజీ సర్పంచ్ రవీంద్రబాబు, దగ్గుపాటి శ్రీనివాసరావు, దినకర్‌రావు, మైనార్టీ సెల్ నాయకులు కలిముల్లా, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాగుర్‌ఖాన్, అధికారులు రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ డివి.నారాయణరెడ్డి, పలుశాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, చెంచుగిరిజనులు, తదితరులు పాల్గోన్నారు.

# మద్యం దుకాణాల కోసం 9వ తేది వరకు గడువు -ఎక్సైజ్ సిఐ

**జూపాడుబంగ్లా, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

మద్యం దుకాణాల కోసం ఈ నెల 9 వతేది వరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఉందని ఔత్సా హికులు సద్వినియోగం చేసుకోవాలని నందికొట్కూరు ఎక్సైజ్ సిఐ రామాంజనేయులు తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 9 వతేది 5 గంటల్లోగా ఆన్లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒకే వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా దేశంలో ఎక్కడి నుంచైనా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఒక వ్యక్తి ఒక్కోక్క దరఖాస్తుకు రూ.2 లక్షలు చొపున నాన్ రిఫండబుల్ రుసుము చెల్లించాలన్నారు. ఒక దరఖాస్తుదారుడు ఎన్ని అప్లికేషన్లు అయినా వేసుకోవచ్చన్నారు. ఒక వ్యక్తి ఎన్ని లైసన్సులైనా పొందవచ్చన్నారు. ఐడెంటిఫికేషన్స్ కోసం ఆధార్,పాన్,ఓటర్ కార్డు సమర్పించుకోవాలన్నారు. ఈ నెల 11 వతేదిన కలెక్టర్ సమక్షంలో లాటరీ పద్దతిలో దుకాణాలు కేటాయింపు జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయంలో విచ్చలవిడిగా పెంచిన మద్యం ధరలను ఎన్డ్ఏ కూటమి ప్రభుత్వం తగ్గించిందన్నారు. కొత్తగా మాదక ద్రవ్యాల నియంత్రణ సుంకం వసూలు చేయనున్నారన్నారు. నందికొట్కూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ పరిధిలోని నందికొట్కూరు మున్సిపాలిటిలో 4, రూరల్ 2, మిడ్తూరు మండలంలో 2, జూపాడుబంగ్లా మండలంలో 1, పగిడ్యాల మండలంలో 1, దుకాణల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందన్నారు. నందికొట్కూకు 8, జూపాడుబంగ్లాకు 7,మిదుత్తూరు మండలాలకు 2 చొపున దరఖాస్తులు దాఖలైయ్యాయన్నారు. మరో రెండు రోజులే గడువు ఉన్నందున ఆశావాహులు త్వరితగతిన దరఖాస్తులు సమర్పించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జూపాడుబంగ్లా ఎస్ఐ లక్ష్మినారాయణ, సిబ్బంది పాలొగన్నారు.

# స్కందమాత అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ చౌడేశ్వరిదేవి



**బనగానపల్లె, అక్టోబర్7, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు దేవిశరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో ఐదవ రోజు సోమవారం అమ్మవారిని ప్రాత:కాలం నందు మేల్కోపుచేసి అభిషేకం, నిత్యార్చన వంటి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే యాగశాల నందు ఆలయ వేదపండితులు, అర్చకుల ఆధ్వర్యంలో ఆవాహిత దేవత పూజలు, విశేష పూజా క్రతువులు, చండీపారాయణం, సహస్ర నామార్చన, వేదపారాయణం నిర్వహించారు. ఈ మేరకు దేవిశరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి ఉత్సవమూర్తిని ఐదవ రోజు స్కందమాత అలంకారంలో చల్లని దీవెనలను భక్తులను అనుగ్రహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారిణి మరియు ఆలయ అసిస్టెంట్ కమిషన్ జి.కామేశ్వరమ్మ, నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి, ఆలయ వేదపండితులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహించాలి

**- మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి**
**- టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన బీసీ రాజారెడ్డి**
**- ప్రభుత్వాలు క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించాలి**

**బనగానపల్లెరూరల్, అక్టోబర్7, ప్రభాతవార్త:**



క్రీడాకారులను, క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. సోమవారం బనగానపల్లె పట్టణంలోని సా ్థనిక మార్కెట్‌యార్డు ఆవరణంలో ఏర్పాటుచేసిన టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్యఅతిథిగా హాజరై బీసీ రాజారెడ్డి ప్రారంభించారు. ముందుగా బీసీ రాజారెడ్డి అక్కడికి చేరుకోగానే టోర్నమెంట్ నిర్వాహకులు పూలమాలలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. తదనంతరం బీసీ రాజారెడ్డి రిబ్బన్‌కట్ చేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. అలాగే క్రీడలు ఆడే సమయంలో బేషజాలకు పోకుండా తమ క్రీడస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. ఇవాళ్టి ఓటమి రేపు గెలుపుకు నాంది అవుతుందన్నారు. అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. 140కోట్ల జనాభా ఉన్న భారతదేశంలో ఒలంపిక్స్‌లో బంగారుపతకం సాధించేవారు లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ప్రపంచ పటంలో కనిపించని చిన్న దేశాల క్రీడాకారులు సైతం ఒలంపిక్స్‌లో బంగారు పతకాలు సాధిస్తున్నరన్నారు. ఎంతో ఘనకీర్తి ఉన్న మన భారతదేశంలో క్రీడలకు, క్రీడాకారులకు సరైన ప్రోత్సాహం లేకపోవడం వల్లనే ఈ దుస్థితి దాపురించిందన్నారు. ప్రస్తుత ఆధునిక యుగంలో గ్రామీణ క్రీడలు సైతం పూర్తిగా కనుమరుగవ్వడం ఆందోళనకు గురిచేస్తుందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో నిర్బంద విద్య తప్ప విద్యార్థులను క్రీడల పట్ల ప్రోత్సహించడంలేదన్నారు. కావునా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకుని విద్యార్థి దశ నుంచే క్రీడలను ప్రోత్సహించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత కూడా క్రీడల పట్ల ఆసక్తి కనబరుస్తూ రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# సబ్సిడీ పప్పుశనగ విత్తనాల పంపిణీ

**- ముఖ్య అతిథిగా హాజరై రైతులకు విత్తనాలను పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి**

**బనగానపల్లెరూరల్, అక్టోబర్7, ప్రభాతవార్త:**



బనగానపల్లె పట్టణంలోని స్థానిక వ్యవసాయ కార్యాలయం నందు సోమవారం సబ్సిడీ పై పప్పుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రోడ్లు, భవనాల, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడులశాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి హాజరై తానే స్వయంగా రైతులకు పంపిణీ చేశారు. ముందుగా మంత్రి అక్కడికి చేరుకోగానే మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డితోపాటు వ్యవసాయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు సకాలంలో సబ్సిడీ పై ఎరువులు, విత్తనాలు అందిస్తుందన్నారు. అలాగే రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కూడా కల్పిస్తామన్నారు. అంతేకాకుండా అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కూడా అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. రైతన్నలకు తేదేపా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. తేదేపా ప్రభుత్వంలో నాణ్యమైన ఎరువులను, విత్తనాలను అందజేయడం జరుగుతుందని తద్వారా రైతన్నలు పండించిన పంటలు మంచి దిగుబడి సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.సుధాకర్, కోవెలకుంట్ల ఎంఏవోడి నిరంజన్, సంజామల ఎంఏవోపై సుధాకర్‌రెడ్డి, వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కొలిమిగుండ్లలో త్యాగరాజస్వామి దేవాలయం నందు మండల పూజ

**కొలిమిగుండ్ల, అక్టోబర్7, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని నాయిబ్రాహ్మణ కాలనీలో సోమవారం త్యాగరాజస్వామి దేవాలయం నందు ప్రతిష్ఠ అనంతరం నిర్వహించే మండల పూజ కార్యక్రమంలో భాగంగా స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాద వినియోగంతోపాటు పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు. సాయకాలం సామూహిక అఖండ భజన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మీర్జాపురం నారాయణరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, పోరెడ్డి చిన్నపురెడ్డి, మంగలి రామచంద్రుడు, పెద్ద వీరయ్య, ప్రభాకర్, పురుషోత్తం, కృష్ణమోహన్, ధనాంజనేయులు, పవన్ కుమార్, రాజు, పలువురు నాయిబ్రాహ్మణ సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# కొలిమిగుండ్ల బెలుం గ్రామాల్లో పోలీసుల కవాతు

**కొలిమిగుండ్ల, అక్టోబర్7, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో మరియు బెలుం గ్రామంలో సోమవారం కొలిమిగుండ్ల పోలీసులు మరియు స్పెషల్ పార్టీ పోలీసులతో కలిసి కవాతు నిర్వహించి నాటుసారా విక్రయదారుల ఇళ్లను తనిఖీ చేయడం జరిగింది. మండలంలోని ఎక్కడైనా నాటుసారా అమ్మితే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు ఈ సందర్భంగా తెలియజేశారు.

# సామూహిక కుంకుమార్చన

**కొలిమిగుండ్ల, అక్టోబర్7, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలుం గ్రామంలో వెలసిన గంగమ్మ దేవత ఆలయంలో అశ్వయిజ మాసం సోమవారాన్ని పురస్కరించుకుని గంగమ్మ దేవతకు కుంకుమార్చన, ప్రత్యేక పూజలు అర్చకులు మహేష్‌స్వామి ఆధ్వర్యంలో సుమారు ఇరవై మంది మహిళలు భక్తిశ్రద్దలతో నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ గావించారు.

# మద్యం షాప్‌లకు ధైర్యంగా దరఖాస్తు చేసుకోండి

**- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు**

**ఆలూరు రూరల్, అక్టోబర్7, ప్రభాతవార్త:** నూతన మద్యం పాలసీ విధానంలో భాగంగా ఎవరైనా ధైర్యంగా మద్యం షాప్‌ల నిర్వహణ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు సూచించారు. సోమవారం స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌లో మద్యంషాప్‌ల దరఖాస్తు ప్రక్రియను హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మద్యం షాప్‌ల కోసం అర్హత ఉన్న ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఎవరికి భయపడాల్సిన పనిలేదని, దరఖాస్తు చేసుకున్నవారిని ఎవరైనా భయభ్రాంతులు గురిచేస్తే తప్పకుండా అలాంటి వారి పై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మద్యం షాప్‌లకు ఈనెల 9వ తేదిలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే ఈనెల 12వ తేదిన దేవరగట్టు ఉత్సవాల సందర్భంగా నాటుసారా మరియు కర్ణాటక మద్యాన్ని నియంత్రించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి తయారీ కేంద్రాల పై దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాజశేఖర్ గౌడ్, ఆలూరు సీఐ లలితదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలకు ఒక్క యాప్‌తోనే పనులు చేయించాలి: సిఐటియు

**కోసిగి, అక్టోబరు 7, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కార్యకర్తలు ఉపయోగిస్తున్న ప్రభుత్వ యాప్‌లకు సంబంధించి ఒకే యాప్ ద్వారానే సంబందిత పనులు చేయించాలనిసిఐటియు డివిజన్ కార్యదర్శి బి.రాముడు, ఏపీ అంగన్‌వాడీ వర్కర్సు, హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి గోవర్ధనమ్మ,పట్టణ కమిటీ కార్యదర్శి నాగలక్ష్మిలు డిమాండ్ చేసారు.. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు ప్రాజెక్టు అధికారిణిసిడిపివో సఫారున్నీసాకు వినతి పత్రం అందించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భవతులు, పిల్లలకు సంబందించి నాలుగు యాప్‌లలో నమోదు చేయడం జరుగుతుందన్నారు.. అయితే ఈ నాలుగు యాప్‌ల్లోసర్వర్ సరిగా ఉండక పోవడంతో నమోదు ప్రక్రియ సక్రమంగా జరగడం లేదని పై అధికారులు అంగన్‌వాడీల పట్ల అనుచితంగాప్రవర్తిస్తూ వారిని వేధింపులకు గురి చేస్తున్నారన్నారు..అయితే ఇవన్నీ తీసేసి ఒకే యాప్‌లను మాత్రమే ఉపయోగించేలాచర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.. అలాగే ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం కూటమి నాయకుల సైతం వీరి సమ్మెకు మద్దతు ప్రకటించడంతో అప్పటి ప్రభుత్వం వారి వేతనాలనుపెంచుతామని హామీ ఇవ్వడం జరిగిందనా న్నరు.. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెంచిన జీతాలను వెంటనే ఇవ్వాలన్నారు.. అలాగే కనీస వేతనంతో పాటు పెన్షన్ కూడా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు..

# మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి

**-మండల అధికారులకు వేంపెంట గ్రామ రైతుల మొర**

**పాములపాడు, అక్టోబర్ 7, ప్రభాతవార్తః** ఇటీవల కురిసిన భారీవర్షానికి మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆదుకోవాలని గ్రామ రైతులు కాంతారెడ్డి, గంటా రమేష్, బాలస్వామిలు మండల అధికారులకు మొరపెట్టుకున్నారు, సోమవారం డిప్యూటి తహశీల్దార్ పటాన్ బాబు, మండల వ్యవసాయ అధికారి ఫణిశ్వర్‌రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వేంపెంట రైతులు మాట్లాడుతూ ఈనెల 5వ తేది శనివారం వేకువజామున అకస్మాత్తుగా భారీవర్షం కురియడంతో ఆరుబయట ఆరబోసిన మొక్కజొన్న ధాన్యం తడిసిపోయి గింజలు వర్షపునీటిలో కొట్టుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 11 వేల క్వింటాళ్ళ మొక్కజొన్న ధాన్యం దెబ్బతిందని గ్రామ రైతులు నష్టపోయారని పేర్కొన్నారు. వర్షం కారణంగా రంగుమారిన మొక్కజొన్న ధాన్యాన్ని ప్రభుత్వమే మార్క్‌ఫెడ్ ద్వారా మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేయాలని కోరారు. అంతేకాకుండా రైతులకు ప్రభుత్వమే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని లేనిపక్షంలో ఆత్మహత్యలే శరణ్యమని అన్నారు.

# పెద్దమ్మా తల్లి లలితా త్రిపుర సుందరీ దేవి

**నందవరం, అక్టోబర్ 7, ప్రభాతవార్తః**

మండల పరిధిలోని చామలగూదూరు గ్రామంలో పెద్దమ్మా తల్లి భక్తులకు ఆరవ రోజు లలిత త్రిపుర సుందరీగా దర్శనమిచ్చారు. నవరాత్రులను పురష్కరించుకొని తెల్లవారుజాము నుండి భక్తులకు దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈసందర్భంగా పురోహితులు శ్రీదర్ స్వామి మాట్లాడుతూ త్రిపురాత్రయంలో రెండవ శక్తి లలితా అమ్మవారు. దేవి ఉపాసకులకు ఈమే ముఖ్య ఉపాస్యదేవత అని త్రిగుణాతీతమైన కామేశ్వర స్వరూపం ఈమెను పంచదశాక్షరీ మహామంత్రం అధిష్టాన దేవతగా లలితా త్రిపుర సందరిని ఆరాధిస్తారు. సకల లోకాతీతమైన కోమలత్వం కలిగిన మాతృమూర్తి ఈమె. చెరకుగడ, విల్లు, పాశాంకుశాలను ధరించిన రూపంలో కుడివైపున లక్ష్మీదేవి, ఎడమవైపున సరస్వతిదేవి సేవలు చేస్తుండగా లలితాదేవి భక్తులను అనుగ్రహిస్తుంది. దారిద్ర్య దుఃఖాలను తొలగించి, సకల ఐశ్వర్య అభీష్టాలను సిద్ధింపజేస్తుంది. లలితా త్రిపుర సుందరీదేవి విద్యా స్వరూపిణి, సృష్టి, స్థితి, సంహార రూపిణి, కుంకుమతో నిత్యపూజలు చేసే సువాసినులను ఈ తల్లి మాంగల్య సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుంది. శ్రీచక్రానికి కుంకుమార్చన చేయాలి. లలితా అష్టోత్తరంతో పూజించాలి. "ఓం ఐం హ్రీం శ్రీం శ్రీమాత్రే నమః" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. మాంగలయభాగ్యం కోరుతూ సువాసినులకు పూజ చేయాలి. అప్పాలు, పులిహోర నైవేద్యం పెట్టాలి. ఈకార్యక్రమంలో ఆలయ పూజారి బొగ్గరూ తిరుమలరెడ్డి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనా న్నరు.

# డేటా ఎంట్రీ అపరేటర్లకు ఒక్కరోజు శిక్షణ

**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 7, ప్రభాతవార్తః**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఓల్డ్ లెక్షరర్ గ్యాలరీలో నోడల్ ఆఫీసర్స్ మరియు డేటా ఎంట్రీ అపరేటర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా.ఎల్ భాస్కర్ మాట్లాడుతూ కుష్టు, టీబీ వ్యాధి గ్రస్థులను ప్రాథమిక దశలోనే గుర్తించి వారికి అవసరమైన చికిత్సను సకాలంలో అందించాలని తెలిపారు. సుస్థిర అభివృద్ది లక్ష్యాల సాధనలో భాగంగా టిబి, లెప్రసి 2025 నాటికి పూర్తిగా అంతం చేయడం మనందరి పంతం అనే లక్ష్యంతో పనిచేయాలని టిబి, లెప్రసి నివారణకు అందరు కలిసి బాధ్యతతో పనిచేయాలన్నారు. మీ పరిధిలోని కుష్టువ్యాధి గ్రస్థులను, క్షయవ్యాధి గ్రస్థులను గుర్తించాలని స్పర్శలేని రాగిరంగు మచ్చలు ఉంటే వారికి పరీక్షలు చేయించాలని కుష్టు కేసులను త్వరలో గుర్తించడం వల్ల అంగవైకల్యం నుండి రక్షించవచ్చన్నారు. డిస్ట్రిక్ న్యూక్లియర్ మెడికల్ ఆఫీసర్ డా.మల్లిఖార్జునరెడ్డి కుష్టు, టిబి వ్యాధుల నివారణలో తీసుకోవాల్సిన చర్యలపై ఎల్‌సిడి ప్రాజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డిపిఎంఓ విజయ్ ప్రకాష్, సుబ్రమణ్యం, క్షయ కార్యాలయ సిబ్బంది మరియు ప్రొజెక్షనిస్టు ఖలీల్ పాల్గొన్నారు.

# శ్రీ అన్నపూర్ణదేవిగా వాసవి కన్యకాపరమేశ్వరిదేవి

**-చండిమాతగా భువనగాయత్రి అమ్మవారు...**

**వెల్దుర్తి, అక్టోబర్7, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని అమ్మవారిశాలలో సోమవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి అమ్మవారు శ్రీ అన్నపూర్ణదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.చాటకొండ మధురాఘవేంద్రప్రసాద్,నూకల వెంకటేశ్వర్లు(ఎన్‌వివిఎస్)లు అర్చనసేవాభక్తులుగా ఉన్నారు.ఎన్‌వివిఎస్ వెంకటేష్ దంపతులు అర్చకులు వై.విశ్వనాథశర్మ అర్చకత్వమున అమ్మవారికి కుంకుమార్చన,అభిషేకం జరిపించారు.అదేవిధంగా భువనగాయత్రీ అమ్మవారు చండిమాత అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.అమ్మవారిశాలలో టి.అన్నపూర్ణమ్మ,కుమారులు,చాటకొండ మధురాఘవేంద్రప్రసాద్, షరాప్, కుమారస్వామి (కర్నూలు) విందును ఏర్పాటుచేశారు.స్థానిక రాజరాజేశ్వరి ఆలయంలో అమ్మవారిని అందంగా పూలతో అలంకరించారు.ఈ కార్యక్రమంలో అపధర్మ అధ్యక్షులు సముద్రాల శ్రీరాములు,తిరివీధి రాంప్రసాద్,వంశీధర్,తిరివీధి నారాయణ శెట్టి,తిరివీధి వెంకటరమేష్,సముద్రాల వెంకటేశ్వర్లు,అత్తులూరి సుబ్రహ్మణ్యం,అత్తులూరి సుధాకర్,టి.వి.కిషోర్,సముద్రాల సురేష్‌బాబు, తిరివీధి వెంకట సుధీంద్ర,ఎ.క్రిష్ణకిరణ్(ఏపి ఆర్యవైశ్య మహాసభయువజనసంఘం జనరల్ సెక్రటరీ),వెల్దుర్తి ఆర్యవైశ్యసంఘం కార్యవర్గ సభ్యులు ఒంగోలు సాయిప్రసాద్,ఎ.కళ్యాణ్,ఐడియా శివ,సంపత్,శ్రీధర్,కొట్రాకాంత్,గోల్డ్‌శేషు,సంతోష్,అమ్మవారిశాల శీను,భువనగాయత్రి శక్తిపీఠం ఆలయ ట్రస్ట్‌బోర్డ్ సభ్యులు జూలకంటి రఘునాథ్‌రెడ్డి,లక్ష్మీసరోజ,రాము ఆచారి,జగదీష్, రమణాచారి, హరిసింహానాయుడు,రమణాచలం,హరినాథ్,ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# ఇజ్రాయిల్-పాలస్తీనా యుద్ధం అపి ప్రజలకు శాంతి కలిగించాలి

**వెలుగోడు, అక్టోబర్ 7, ప్రభాతవార్తః** వెలుగోడు పట్టణంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇజ్రాయిల్-పాలస్తీనా యుద్ధం అపి ప్రజలకు శాంతి కలిగించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు సెంటర్ దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా వెలుగోడు మండల సిపిఎం పార్టీ కార్యదర్శి మహమ్మద్ రఫీ, జిల్లా అవాజ్ సెక్రెటరీ నూరుల్లా, వెలుగోడు సిఐటియు మండల అధ్యక్షులు నాగమోహన్ మాట్లాడుతూ ఈరెండు దేశాల యుద్ధం వల్ల అక్కడి ప్రజల్లో ఎక్కువగా మహిళలు, చిన్న పిల్లలు ఎక్కువగా చనిపోవడం జరిగింది. ఇరుదేశాల అధికారులు ఇప్పటికైనా అక్కడి ప్రజల పరిస్థితుల గురించి అలోచించి యుద్ధం అపివేయాలన్నారు. ఈయుద్ధం వల్ల ఈరెండు దేశాల్లో ఎంతో ప్రాణనష్టం, ఆస్తినష్టం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకటయ్య, కిశోర్, ఎర్రబాష, జి బాషా, రామకృష్ణ, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయంలో పాము కలకలం

**కొత్తపల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్తః** కొత్తపల్లి మండల పరిధిలోని దుద్యాల గ్రామ సచివాలయంలో నాగుపాము కలకలం రేపింది. సోమవారం దుద్యాల గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తుండగా అకస్మాత్తుగా ఓ పాము సచివాలయంలోకి వచ్చింది. దాన్ని చూసిన సచివాలయ సిబ్బంది కేకలు వేశారు. అది గమనించిన స్థానికులు వెంటనే అక్కడి చేరుకుని పామును తరిమివేయడంతో సిబ్బంది ఊపిరిపీల్చుకున్నారు.

# జాతీయ తపాలా వారోత్సవాలు

**వెలుగోడు, అక్టోబర్ 7, ప్రభాతవార్తః** జాతీయ తపాలా వారోత్సవాలను పురష్కరించుకొని నందికొట్కూరు సబ్ డివిజన్ పరిధిలోని వెలుగోడు, ఎస్ఓ కింద బోయరేవుల గ్రామాన్ని ఫైవ్‌స్టార్ విలేజ్‌గా ఎంపిక చేయడం జరిగింది. ఈసందర్భంగా తపాలా సిబ్బంది గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా నందికొట్కూరు పోస్టల్ ఇన్‌స్పెక్టర్ కె రాఘవేంద్ర మాట్లాడుతూ బోయరేవుల గ్రామంలో ప్రతి కుటుంబానికి పోస్టాఫీసు ఖాతా, ఇన్సురెన్స్ పథకాలు, ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి ఖాతాలు తెరవడం జరుగుతుందన్నారు. ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈకార్యక్రమంలో వెలుగోడు సబ్ పోస్టుమాస్టర్ ఇంద్ర కార్తీక్, మెయిల్ ఓవర్‌సిస్ సుధాకర్, బోయరేవుల బిపిఎం సుధాకర్, ఇతర పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నగరపాలక సర్వసభ్య సమావేశం వాయిదా

**కర్నూలు మున్సిపల్, అక్టోబర్ 7, ప్రభాతవార్తః** ఈనెల 8న జరగాల్సిన నగరపాలక సర్వసభ్య సమావేశం అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు మేయర్ బి వై రామయ్య సోమవారం తెలిపారు. మరలా సమావేశం నిర్వహణ తేదిని త్వరలో ఖరారు చేస్తామన్నారు.

# విధుల్లో నూతన ఆర్ఐలు

**కర్నూలు మున్సిపల్, అక్టోబర్ 7, ప్రభాతవార్తః** గత శుక్రవారం నగరపాలక నూతన ఆర్ఐలుగా నియమితులయిన ఎస్ శేషాద్రి, ఎం రాజు, ఎస్ తిప్పన్న, పి భార్గవ, ఎం నాగరాజులు విధుల్లో చేరారు. సోమవారం అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణను కలిసి జాయినింగ్ రిపోర్టు ఇచ్చిన నూతన ఆర్ఐలు అనంతరం మేనేజర్ ఎన్ చిన్నరాముడును కలిశారు. చిన్నవయసులోనే తొలిసారి కీలక బాధ్యతలు దక్కడం శుభపరిణామమని సంస్థకు మంచిపేరు వచ్చేలా ప్రజలకు సేవలు అందించాలని వారు సూచించారు.

# వృత్తి విద్యార్థుల ఇంటర్నషిప్ కార్యక్రమం పరిశీలన

**వెల్దుర్తి, అక్టోబర్7, ప్రభాతవార్త**

వృత్తి విద్యా కార్యక్రమంలో భాగంగా సోమవారం గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసూన సహకారంతో వెల్దుర్తిలోని హోం అప్లియన్సెస్,రిపేర్ షాప్స్,ఎలక్ట్రానిక్స్,ఐటికి సంబంధించిన సంస్థలలో జరుగుతున్న ఇంటర్నషిప్‌లో వెల్దుర్తి విద్యారినీల శిక్షణ పనితీరును స్టేట్ ఒకేషనల్ కో-ఆర్డినేటర్లు ఆర్.కమలాకర్(ఫన్‌పస్ట్) ఆర్.విక్రమ్(ఇండస్)లు పరిశీలించి విద్యార్థులకు తగు సూచనలు చేశారు.సంస్థ శిక్ష కులు పాల్గొని శిక్షణ గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసూన,వృత్తివిద్యా శిక్షకులు జి.సౌజన్య,కె.రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి ఎంపిడిఓ సుహాసినమ్మను కలిసిన తెదేపా నాయకులు

**వెల్దుర్తి, అక్టోబర్7, ప్రభాతవార్త :** వెల్దుర్తి ఎంపిడిఓ సుహాసినమ్మను సోమవారం ఎంపిడిఓ కార్యాలయంలో తెదేపా నాయకులు గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు మర్యాదపూర్వకంగా కలిశారు.ఎంపిడిఓకు పరిచయం అయ్యారు.గ్రామ సమస్యలపై ఆయన ఎంపిడిఓతో చర్చించారు.గ్రామ అభివృద్ధికి తన సహకారం ఉంటుందని ఎంపిడిఓ వారితో అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఓ లలిత,గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మాపురంలో బీసీ,మైనార్టీకాలనీలలో 6 రోజులుగా నీటిసరఫరా బంద్

: తాగునీటి కోసం పడరానిపాట్లు పడుతున్న బీసీ,మైనార్టీ కాలనీవాసులు
: నంద్యాల జిల్లా గ్రామ పంచాయతీ అధికారికి మొర
: సమ్మర్‌స్టోరేజ్ పైపులైన్ లీకేజీవల్ల తాగునీటి సమస్య
: స్కీం నిర్వాహకులుపైపులైన్ మరమ్మతులుచేవడితే నీటి సరఫరా
: స్కీంవారికి చెప్పినా స్పందన కరువు గ్రామ సర్పంచ్ సుజాత




**పగిడ్యాల, అక్టోబరు 7,ప్రభాతవార్త**
రాష్ట్రప్రభుత్వం తెలుగుదేశం హాయాంలో కొట్లాదిరూపాయలు వెచ్చించి తాగునీటివసతి కల్పించేందుకు గాను పగిడ్యాల మండలం లక్ష్మాపురం గ్రామ శివారులో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును ఏర్పాటు చేయడం జరిగింది. అయితే గ్రామ శివారులో సమ్మర్ స్టోరేజి ట్యాంకు ఉన్నా లక్ష్మాపురం గ్రామంలోని బీసి, మైనార్టీకాలనీలకు వారం రోజులుగా నీటిసరఫరా బంద్ కావడంతో ఆయా కాలనీవాసులు పడరాని పాట్లు పడుతున్నారు. తాగునీటి కోసం ఇతర కాలనీలకు వెళ్లి తెచ్చుకోవలసిన దుస్థితి నెలకొందనీ కాలనీవాసులు విచారం వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు, మహిళలు సహితం బిందెలతో నీటిని తెచ్చుకునేందుకు సతమతమైపోతున్నారు. కొందరు లూనా, మోటర్ బైక్‌ల మీద బిందెలతో నీటిని తెచ్చుకుని వారం రోజులుగా కాలం వెళ్లదీస్తున్నారు. " మత్స్య కారుడు నదిలో చేపటవే టాడుతూ దాహం వేసి" మృతి చెందిన చందంగా గ్రామశివారులో సమ్మర్ స్టోరేజి ట్యాంకు ఉన్నా తాగునీటి కోసం ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడిం దనీ బీసి, మైనార్టీకాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి సమస్య పరిష్కరించా లనీ కోరుతూ నంద్యాల జిల్లా పంచాయతీ అధికారికి చరవాణి ద్వారా సమాచారం అందజేశామనీ బీసి, మైనార్టీ కాలనీవాసులు సోమవారం తెలిపారు. వజీర్‌భాష, సలాంభాష, శ్రీనివాసులు, చిన్నయ్య, బాబులాల్‌భాష, జయ మ్మ, సుజాత, శ్రీలత, భారతి, రహిమాన్, శర బన్న బీసి, మైనార్టీకాలనీవాసులసంతకాలతో కూడి న సమాచారం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లామనీ స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలనీ కోరగా సానుకూలంగా స్పందించి నట్లు ఉస్మాన్‌భాష తెలిపారు. బీసీ, మైనార్టీకాల నీలకు తాగునీటి సరఫరా కోసం ప్రత్యామ్నాయ ఏర్పాటు చేపట్టామనీ మండల విస్తరణాధికారి బిఎల్ నాగేంద్రయ్య తెలిపారు.

**లక్ష్మాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ వివరణ :** గ్రామసర్పంచ్ సిరిగిరి సుజాతను వివరణ కోరగా లక్ష్మాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నుండి నీటిని సరఫరా చేసే పైపులైన్ లీకేజి వల్ల తాగునీటి ససమ్య తలెత్తిందనీ, పైపులైన్ మరమ్మత్తు చేపట్టాలనీ స్కీం నిర్వాహకులకు చెప్పినా మెటీరియల్ రాగానే మరమ్మత్తులు చేపడతామనీ చెపుతూ కాలయాపన చేస్తున్నారనీ సర్పంచ్ తెలిపారు.

## ప్రశాంతంగా వేలం పాటలు

**గడివేముల, అక్టోబర్07, ప్రభాతవార్త;** శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం బహిరంగ వేలం పాటలు ప్రశాంతంగా జరిగాయి. వేలం పర్యవేక్షణాధికారి నంద్యాల ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరెడ్డి వేలం పాటలు నిర్వహించగా, టెంకాయలు అమ్ముకునే హక్కు కోసం సి.కృష్ణుడు రూ.2.12 లక్షలకు, టీ, మిఠాయి అమ్ముకునేందుకు హక్కు కోసం వి.నాగేంద్ర ఆచారి రూ.31 వేలకు, మొత్తం కలిపి రూ.2.43 లక్షలకు వేలం పాటను పాటదారులు దక్కించుకున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి వివిఎల్ఎన్ రామానుజన్ తెలిపారు. గత యేడాది టెంకాయల అంగడికి రూ.2,04,000 రాగా, టీ మిఠాయి అంగడికి రూ.30 వేలు వచ్చిందన్నారు. ప్రస్తుతం గత సంవత్సర ఆదాయం కంటే ఈ యేడాది రూ.9 వేలు ఆదాయం పెరిగిందన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపిక

**చాగలమర్రి,అక్టోబర్ 7,ప్రభాతవార్త:** స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు తొమ్మిదవ తరగతి చదువుతున్న ఫరీద్‌బాష అనే విద్యార్థి రాష్ట్రస్థాయి అండర్-17 స్కూల్ గేమ్స్ హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక అయినట్లు ప్రధానోపాధ్యాయులు కోటయ్య తెలిపారు. ఈ విద్యార్థి 1వ తేదీన నంద్యాలలో జరిగినటువంటి జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీ నందు పాల్గొని ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక అయినట్లు పిడి దాదాపీర్ తెలిపారు. ఈ విద్యార్థి ఈ నెలలేడో తేదీ నుంచి రాజమండ్రిలో జరుగుతున్న అండర్-17 స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి పోటీలలో మన జిల్లా జట్టు తరుపున పాల్గొంటాడని తెలిపారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థినిని పాఠశాల కమిటీ చైర్మన్ గౌస్‌మొహిద్దీన్ అభినంధిస్తూ రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆయన ఆకాక్షించారు.

## పార్వతి దేవి,గాయత్రి దేవిగా అమ్మవారు అలంకరణ

**చాగలమర్రి,అక్టోబర్ 7,ప్రభాతవార్త:** దసరా ఉత్సవ నవరాత్రుల్లో భాగంగా చాగలమర్రిలో గాయత్రిదేవిగా, మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో పార్వతిదేవిగా ప్రత్యేక అలంకరణలో ఆదివారం భక్తులకు దర్శనం ఇచ్చారు.ప్రత్యేక రూపాల్లో దర్శనం ఇచ్చిన అమ్మవారికి రుద్రాభిషేకం,నవగ్రహ జపములు, స్వస్తివాచకం, దేవి నవగ్రహ భాగవత పారాయణం తన్మయ సూక్తం దీక్ష హోమం సుదర్శన మూలమంత్ర హోమం మంగళ తీర్థప్రసాదం పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వంకదార లక్ష్మణబాబు ఆధ్వర్యంలో జరిగాయి. అలాగే మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో అమ్మవారికి ఆలయ కమిటీ అధ్యక్షుడు ముడియం నరసింహ్మారావు, సుకన్య బింగుమల్ల రామశేషయ్య,రాజేశ్వరి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ధర్మపత్ని విజయలక్ష్మిలు ఉభయ దాతలుగా వ్యవహారించారు.ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ కోశాధికారి ముడియం మాధవ, ఆర్యవైశ్య కమిటీ సభ్యులు నవతా ప్రసాద్,మల్లికార్జున,బాబు, ఉపాధ్యాక్షుడు ముడియం రామక్రిష్ణ, కార్యదర్శి ముడియం గోపాలక్రి, సంయుక్త కార్యదర్శి ముడియం వెంకటరమేష్, ఉపాధ్యాక్షుడు మంచికంటి సురేష్‌బాబు, ఆర్యవైశ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పి.ఆర్.సి. గడువు ముగిసిన పట్టించుకోని ప్రభుత్వం

**చాగలమర్రి,అక్టోబర్ 7,ప్రభాతవార్త:** 12వ పి..ఆర్.సి.అమలు పరచాల్సిన గడువు 14 నెలలు దాటిన ప్రభుత్వం పట్టించుకోక పోవడం శోచనీయమని పి.ఆర్.డి.యు.మండల అధ్యక్షుడు మస్తాన్‌బాష తెలిపారు. సోమారం స్తానిక ఎస్టియు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతు వెంటనే పి.ఆర్.సి. కమిటీ వేసి అలస్య కాలానికి ఐ.ఆర్.ప్రకటించేలా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే తక్షణం 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించేలా 10వ తేదీ క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయ వర్గానికి ప్రత్యేక పి.ఆర్.సి.ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులకు స్టెప్ ఆప్ సౌకర్యం తాజా పి.ఆర్.సి.లో పునరుద్దరించేలా కృషి చేయాలన్నారు. దీంతో పాటు జూనియర్ సీనియర్ల మధ్య వ్యత్యాసం మూల వేతనాన్ని సరి చేయుటకు ఫ్రీ-ఫోన్‌మెంట్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. గత పి.ఆర్.సి.నష్టపోయిన 1996, ఇతర డియస్సీ ఉపాధ్యాయులకు వెచిటేజ్ ఇంక్రిమెంటు కల్పించాలన్నారు. స్పెషల్ టీచర్లకు తాత్కాలిక సర్వీసు కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు సర్వీసులోనే పొందేలా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, ఆర్థిక కార్యదర్శి మాబుహుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి శివశంకర్, జిల్లా ఉపాధ్యాక్షుడు మహబూబ్‌బాష, సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సురేషప్ప, ప్రసాద్,వై.శ్రీను, ప్రసాద్, స్వామిరెడ్డి, పుట్టాలయ్యా, వై.సుబ్బారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన విఆర్ఓలు

**తుగ్గలి,అక్టోబరు 7,ప్రభాతవార్త**
మండల పరిధిలోని కడుమకుంట్ల విఆర్ఓగా నాగేంద్ర,పగడిరాయి విఆర్ఓగా నయోమి,ఎద్దులదొడ్డి విఆర్ఓగా తిమ్మయ్య,రాంపల్లి విఆర్ఓగా రాజేశ్వరి, పెండేకల్లు విఆర్ఓగా గోపాలకృష్ణలు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కడమకుంట్ల విఆర్ఓగా పనిచేస్తున్న రంగన్న ముక్కెళ్లకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో పెద్దహుల్తి నుండి విఆర్ఓగా నాగేంద్ర బదిలీపై వచ్చారు. పగడిరాయి విఆర్ఓగా పనిచేస్తున్న రంగన్న ఎర్రగుడికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో ఆదోని అర్బన్ నుండి విఆర్ఓ నయోమి బదిలీపై వచ్చారు. ఎద్దులదొడ్డి విఆర్ఓగా పనిచేస్తున్న కాశీ రంగస్వామి జొన్నగిరికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో హోసూరు నుండి విఆర్ఓ తిమ్మయ్య బదిలీపై వచ్చారు. పెండేకల్లు విఆర్ఓగా పనిచేస్తున్న వెంకట్రాముడు బొందిమడుగులకు బదిలీపై వెళ్లారు. కోతిరాళ్ల నుండి విఆర్ఓ గోపాలకృష్ణ బదిలీపై వచ్చారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

## గుంతనాలలో ఉచిత వైద్యశిబిరం

**నంద్యాల టెక్కె, 07 అక్టోబర్, ప్రభాతవార్త:** నంద్యాల మండలం గుంతనాల గ్రామంలో చాపిరేవుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో సీహెచ్ఓలు శ్రీనివాస్, మేరిలు గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసి వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రజలకు వివరించారు. ఈసందర్బంగా సీహెచ్ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ జలుబు, జ్వరం లక్షణాలు ఉంటే వెంటనే మలేరియా, డెంగ్యూ పరీక్షలు చేయించుకుని వైద్యులు సూచించిన మేరకు మందులు వాడి జాగ్రత్తలు పాటించడం ద్వారా నయం చేసుకోవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కీర్తన, ఆశావర్కర్ రూతమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి ఫరూక్‌కి రూ.1.10లక్షల చెక్కును అందజేసిన న్యూక్లియస్ కళాశాల యాజమాన్యం

**నంద్యాల , 07 అక్టోబర్, ప్రభాతవార్త, ప్రతినిధి:** రాష్ట్ర న్యాయ, మైనార్టీశాఖ మంత్రి ఎన్ఎండీ.ఫరూక్ పిలుపు మేరకు వరద బాధితుల కోసం న్యూక్లియస్ జూనియర్ కళాశాల యాజమాన్యం లక్షా 10వేల రూపాయల చెక్కును సోమవారం కళాశాల కరస్పాండెంట్ ఎస్.మురళీధర్‌రెడ్డి, డైరెక్టర్ ఎన్‌వీ.వాసుదేవరెడ్డి, కళాశాల సిబ్బంది విజయవాడ వరద బాధితుల కోసం మంత్రికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీలో వరదలు రావడం చాలా బాధరకమైన విషయమని అనేక మంది ప్రజలు నిరుపేదలుగా మిగిలారని వాటి కోసం తమ వంతు సహాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి ఈమొత్తాన్ని అందజేస్తున్నామని తెలిపారు. మంత్రి ఫరూక్ కళాశాల యాజమాన్యాన్ని, సిబ్బందిని అభినందిస్తూ అందరూ ముందుకొచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ.ఫిరోజ్, టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండీ.ఫయాజ్‌లు పాల్గొన్నారు.

## పాలకొమ్మ చెట్టు మున్సిపల్ స్థలాన్ని కాపాడండి

- ఏపీ ఎమ్మార్పీఎస్

**నంద్యాల , 07 అక్టోబర్, ప్రభాతవార్త, ప్రతినిధి:** నంద్యాల పట్టణం నాగులకుంట రోడ్డు సమీపంలో శతాబ్దాల చరిత్ర కలిగిన పాలకొమ్మ చెట్టును తొలగించి షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మిస్తున్నారని అధికారులు పాలకొమ్మ చెట్టు మున్సిపల్ స్థలాన్ని కాపాడాలని ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థలం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టిన అనంతరం నాయకులు రవికిరణ్ మాదిగ మాట్లాడుతూ పాలకొమ్మ చెట్టు ఉన్న సర్వే నంబరు 841 స్థలాన్ని కబ్జాదారుడి నుండి కాపాడాలని, తప్పుడు సర్వే నంబరు చూపించి మున్సిపల్ అధికారుల అండదండలతో అప్రూవల్ తెచ్చుకుని షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఈ స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడి మాదిగలకు న్యాయం చేయాలని లేనిపక్షంలో త్వరలో జరగబోయే మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రైల్వే ఆస్తుల సంరక్షణ, ప్రయాణికుల భద్రతే ప్రధాన ధ్యేయం

- రైల్వే ఆర్‌పీఎఫ్ ఏఎస్ఐ టి.లక్ష్మణ్

**ఆదోనిలీగల్, అక్టోబర్07, ప్రభాతవార్త;** రైల్వే ఆస్తుల సంరక్షణ, ప్రయాణికుల భద్రతే ప్రధాన ధ్యేయంగా రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) పని చేస్తుందని ఆదోని రైల్వే ఆర్‌పీఎఫ్ ఏఎస్ఐ టి.లక్ష్మణ్ పేర్కొన్నారు. సోమవారం ఆదోని రైల్వే స్టేషననలో రైలు ఆగిన ప్రయాణణకుల లగేజీ బ్యాగులను తనిఖీ చేసి, వారికి అవగాహన కల్పించారు. ఆదోని రైల్వే పరిధిలో గల కోసిగి, కుప్పగల్, ఇస్వీ, నగరూరు నివాస ప్రాంతల ప్రజలకు అవగాహన కల్పించారు. రైళ్ల పైన రాళ్లు రువ్వడం గానీ, రైల్వే ఆస్తులకు గానీ అంతరాయం కలిగిస్తే చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. సంఘ విద్రోహ శక్తులు ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఆర్‌పీఎఫ్ సిబ్బందికి తెలియజేయాలన్నారు. ప్రయాణికులు రాత్రులు గానీ, పగలు కానీ ప్రయాణించేటప్పుడు తమ ఆభరనలు, విలువైన వస్తువుల పట్ల ్వరరమత్తంగా ఉండాలన్నారు. రైళ్లలో గుర్తు తెలియని వ్యక్తులు తినుబండారాలు ఇస్తే తీసుకోకూడదన్నారు. రైల్వే సంక్షేమమే రైల్వే రక్షఖ దళం(ఆర్‌పీఎఫ్) ప్రధాన కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారంలో పారదర్శకత పాటించాలి

**కర్నూలు మున్సిపల్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత పాటించాలని నగర పాలక అదనపు కమిషర్ ఆర్‌జివి కృష్ణ అధికారులను అదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్య క్రమానికి 19 ఆర్జీలు వచ్చాయి. వాటన్నింటిని త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కమిషనర్ సంబంధిత అధికారులను అదేశించారు. ప్రజాఫిర్యాదుల్లో కొన్ని జగన్నాధగట్టు టిడ్కో గృహాల వద్ద మంచినీటి సరఫరా, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, బియ్యం, పింఛన్ సరఫరా చేయాలని అక్కడి నివాసులు కోరారు. గణేష్‌నగర్ 4వ తరగతి ఉద్యోగుల కాలనీ ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో అలాగే వాణిజ్య నగర్, గీతానగర్‌లలో వర్షాలతో రహదారులు గుంతల బురదమయంగా మారిందని వెంటనే డబ్ల్యుబిఎం రహదారిని నిర్మించాలని స్థానికులు ఎస్ శేఖర్, ఎండి మెహరాజ్, ఎన్ మద్దిలేటి, సునీల్, ప్రశాంత్, వెంకటేష్ తదితరులు ఆర్జీలు సమర్పించారు. ఓమెగా ఆసుపత్రి సమీపంలో శ్రీవారి సుదర్శనం కాలనీ నందు తాగునీటి సరఫరా లేదని గతంలో పలుమార్లు ఫిర్యాదు చేశామని స్థానికులు కోరారు. ఈకార్యక్రమంలో మేనేజర్ ఎన్ చిన్నరాముడు, ఆరోగ్య అధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, ఆర్ఓ జునైద్, ఎంఈ సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాలుగేళ్ళబాలునికి ప్రపంచంలోనే అరుదైన కిడ్నీవ్యాధి

**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** ప్రపంచంలోనే అత్యంత అరుదైన కిడ్నీవ్యాధి కర్నూలులో వెలుగుచూసింది. సరైన సమయానికి వ్యాధిని సరిగా గుర్తించడంతో రోగికి ఖచ్చితమైన చికిత్స చేసి ఊరట కల్పించిన ఘనత కర్నూలు కిమ్స్ ఆసుపత్రిలోని కన్సలెంట్ నెఫ్రాలజిస్టు డా.కె అనంతరావుకు దక్కింది.ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. కర్నూలు నగరానికి చెందిన నాగేళ్ళబాలుడు గత రెండు నెలలుగా కాళ్లు, ముఖం వాపుతో ఇబ్బంది పడుతున్నారని ఆసుపత్రికితీసుకువచ్చారు. కొన్ని పరీక్షలు చేయగా మూత్రంలో ప్రొటీన్ లీకేజ్ కనిపించింది. దాంతో దాన్ని నెఫ్రోటిక్ సిండ్రోమ్‌గా భావించారు. దాంతో స్టేరాయిడ్స్ చికిత్స మొదలుపెట్టారు. కానీ దాని వల్ల ఫలితం లేకపోవడంఒ నా వద్దకు పంపారు. ఇది స్టేరాయిడ్‌కు లొంగని నెఫ్రోటిక్ సిండ్రోమ్ అని డయాగ్నైజ్ చేశాం. దాంతో పాటు రక్తంలో కొలస్ట్రాల్‌స్థాయి అసాధారణంగా పెరిగిపోవడాన్ని గుర్తించాం. సీరం, కొలెస్ట్రాల్ 250 ఎంజి/డిఎల్,ట్రైగ్లిజరైడ్స్ 950 ఎంజి/డిఎల్ చొప్పున ఉన్నాయి. ఇది అసాధారణం దాంతో కిడ్నీ బయాప్సీ, ఎలక్ట్రాన్ మైక్రోస్కోపి చేసి చూడగా అప్పుడు ఆ బాలుడికి వచ్చినది ప్రపంచంలో అత్యంత అరుదైన లిపోప్రోటిన్ గ్లోమేరులోపతీ అని గుర్తించాం. దక్షిణభారతదేశంలో ఇదే మొట్టమొదటి కేసు. దాంతో జన్యుపరీక్షలు చేయగా ఏపీఓఈ అనే జన్యువు మ్యూటేషన్ జరిగినట్లు తెలిసింది. ఇలాంటి మ్యూటేషన్ కూడ దేశంలో ఇదే మొట్టమొదటి సారి ఈవ్యాధిని గుర్తించడంతో ముందుగా స్టేరాయిడ్ చికిత్స అపేసి లిపోప్రోటిన్ గ్లోమేరులోపతిని నియంత్రించే మందులు వాడాం. దాంతో అప్పటి నుండి క్రమంగా కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్‌స్థాయి తగ్గడంతో పాటు మూత్రంలో ప్రోటిన్ లీకేజీ కూడ అగింది. సరైన సమయానికి ఈవ్యాధిని గుర్తించి దానికి తగిన చికిత్స చేయకపోతే ఇలాంటి కేసుల్లో పూర్తిగా కిడ్నీ విఫలమయ్యే ప్రమాదం ఉంటుందని డా.అనంతరావు వివరించారు. లిపోప్రోటిన్ గ్లోమేరులోపతి అనేది అత్యంత అరుదైన వ్యాధి ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికి కేవలం 200 కేసులు మాత్రమే బయటపడ్డాయి. అవి కూడ చైన, జపాన్ దేశాల్లోని పెద్దలకు మాత్రమే వచ్చాయి. ఈ రెండు దేశాల వెలుపల రావడం కూడ చాల చాల తక్కువ. దక్షిణభారతదేశం మొత్తం మీద ఇదే మొట్టమొదటి కేసు పైగా ఇప్పటి వరకు పెద్దల్లో మాత్రమే బయటపడింది. ఇంత చిన్నవయసులోరావడం ప్రపంచంలోనే ఇది మొట్టమొదటి సారి. ఏపీఓఈజన్యు మ్యూటేషన్ వల్లనే కొలెస్ట్రాల్, ట్రైగ్లేజరైడ్స్ పెరిగి, అవి కిడ్నీలో పేరుకుపోయి దాని వల్ల మూత్రంలో ప్రొటిన్ లీకేజి, కిడ్నీ వైఫల్యం సంభవిస్తుంది. ఈవ్యాధి ఎంత త్వరగా గుర్తిస్తే దానికి అంతసమర్థమైన చికిత్స చేయవచు . డా.అనంతరావు ఇప్పటి వరకు 800 పైగా కిడ్నీ బయాప్సిలు చేశారు. అరుదైన కిడ్నీవ్యాధులు, మూత్రపిండాల మార్పిడి సేవల కోసం కర్నూలు కిమ్స్ ఆసుపత్రిలోని నెఫ్రాలజి విభాగం పేరెన్నికగన్నది.

## విజ్ఞానం అనేది చదువు నుంచే లభిస్తుంది..!

:- ఉన్నతస్థాయికి ఎదగడమే మీ ధ్యేయం..
:- జవహార్ నవోదయ విద్యాలయ పూర్వ విద్యార్థులు

**ఆదోని అర్బన్,అక్టోబరు 7,ప్రభాతవార్త**
విజ్ఞానం అనేది చదువు నుంచే లభిస్తుందని ఇది తెలియక చాలామంది విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేసి వారి జీవితాలను చేతులారా నాశనం చేసుకుంటున్నారని జవహార్ నవోదయ విద్యాలయ పూర్వ విద్యార్థులు అన్నారు. సోమవారం జవహార్ నవోదయ విద్యాలయంలో 9వ తరగతి నుండి ఇంటర్ సెకండ్ ఇయర్ చదివే విద్యార్థులకు పూర్వ విద్యార్థులు కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఈ స్కూల్‌లో చదివిన వారందరు చాలామంది ఐపిఎస్,ఐఎఎస్‌లు అయ్యారని మరికొందరు పోలీసు డిపార్ట్‌మెంట్,రాజకీయాలు,బిజినెస్‌లలో సెటిల్ అయ్యారని వారు తెలియజేశారు. విజ్ఞానం ఉంటే ఏ రంగంలోనైనా ముందుకు వెళ్లవచ్చని విజ్ఞానం రావాలంటే చదువుకుంటేనే అది లభిస్తుందన్నారు. మీకు ఎలాంటి సహకారం కావాలన్నా పూర్వ విద్యార్థులుగా మేము మీకు ఎల్లవేలలా సహకరిస్తామన్నారు. అలాగే విదేశాల్లో నివసిస్తున్న పూర్వ విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో ఆన్‌లైన్ ద్వారా పాల్గొని కెరీర్ గైడెన్స్‌కి తగిన సలహాలు,సూచనలు అందించారు. అలాగే బాగా చదివి ఉన్నతస్థాయికి ఎదగడమే మీ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో 14వ బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు నీట్ మరియు ఎంసెట్‌కి సంబంధించిన స్టడీ మెటీరియల్స్ విద్యార్థులకు అందచేశారు. అలాగే 18వ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు కెరీర్ గైడెన్స్ బుక్‌లెట్స్‌ను విద్యార్థులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ వైస్ ప్రిన్సిపల్ చందిరన్,పూర్వ విద్యార్థులు సతీష్,పరమేష్,విజయ్,డా జనార్ధన్,చంద్రమోహన్,రామ్‌మూర్తి,లక్ష్మణ్,త్రివేణి, రాజేష్,అబ్దుల్ రెహమాన్,డా శ్రీహరి,రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యన్నదాన ప్రసాద వితరణకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబర్07,ప్రభాతవార్త**
శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు సోమవారంనాడు కృష్ణజిల్లా చెన్నూరు వాస్తవ్యులు వై.సీతారామస్వామి కుటుంబ సభ్యులు రూ.1,00,116/-ల విరాళమును,అదే విధంగా రాజమహేంద్రవరం వాస్తవ్యులు వి.వి.ఎస్.కె.ప్రకాశరావు కుటుంబ సభ్యులు రూ.1,00,116/-ల విరాళమును,అదే విధంగా కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ వాస్తవ్యులు దులప్ప జుమానల్ కుంటుంబ సభ్యులు రూ.1,00,101/-ల విరాళమును దాతలు విడివిడిగా పర్యవేక్షకురాలు టి.హిమబిందుకు విరాళం అందజేసిన దాతలకు దేవస్థానం తరుపున దాతకు తగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

## జమ్మిచెట్టు వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న వైస్ చైర్మన్

**నందికొట్కూరు,అక్టోబర్ 7,ప్రభాతవార్త:** ఈ నెల 12న జరిగే దసరా పండుగ సంధర్బంగా భక్తులు భారీ సంఖ్యలో జమ్మిచెట్టు ప్రదక్షణ చేసి పూజలు నిర్వహిస్తారు. అందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మున్సిపాల్టి ఆధ్వర్యంలో జరిగే పనులను సోమవారం మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ పరిశీలించారు. జమ్మిచెట్టు చుట్టు ప్రక్కల పరిశుభ్రంగా ఉండాలని వెంటనే చెత్తచెదారాన్ని తొలగించి ఏర్పాట్లను పకడ్బంధిగా చేయాలని ఆయన సూచించారు.

## తుగ్గలి మండల సర్వేయర్‌గా సుధాకర్

**తుగ్గలి,అక్టోబరు 7,ప్రభాతవార్త**
తుగ్గలి మండల సర్వేయర్‌గా సుధాకర్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఆయన మద్దికెర మండల సర్వేయర్‌గా పనిచేస్తూ బదిలీపై తుగ్గలికి వచ్చారు. తుగ్గలి మండల సర్వేయర్‌గా పనిచేస్తున్న గాదిలింగప్ప పత్తికొండకు బదిలీ అయ్యారు. ఈ సందర్బంగా మండల సర్వేయర్ సుధాకర్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ భూ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నూతన మండల సర్వేకు విలేజ్ సర్వేయర్లు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## రైతు కళ్లలో ఆనందం చూడటమే ఎన్‌డిఏ కూటమి లక్ష్యం..

**దేవనకొండ,అక్టోబరు 7,ప్రభాతవార్త :** రైతు కళ్లలో ఆనందం చూడటమే ఎన్‌డిఏ కూటమి లక్ష్యమని ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్ అన్నారు. మండల కేంద్రమైన దేవనకొండలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబు ఆధ్వర్యంలో పప్పుశనగ విత్తనాలను,తార్పాళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌లో నల్లరేగడి పొలాల్లో పప్పుశనగ విత్తనాలు వేసుకునే రైతులకు రాయితీపై అందిస్తున్న శనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. త్వరలో ప్రభుత్వం వ్యవసాయ పరికరాలను రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. 100కేజీల అసలు ధర రూ.9400లు ఉండగా రాయితీ పోను రైతు రూ.7,050లు చెల్లించాలన్నారు. పప్పుశనగ విత్తనాలు కావాల్సిన రైతులు రైతు సేవ కేంద్రాలలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి శాస్త్రవేత్త రాఘవేంద్ర,పత్తికొండ ఏడిఏ విజయమోహన్,ఆలూరు బిజెపి ఇంచార్జ వెంకటరాముడు,టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, టిడిపి నాయకులు బడిగింజల రంగన్న,ఈదుల దేవరబండ సుభాన్,ఆకుల వీరేష్,కప్పట్రాళ్ల మల్లికార్జున,వెలమకూరు సర్పంచ్ భాస్కర్,మలకన్న,వెంకటస్వామిగౌడ్, మల్లికార్జునగౌడ్,బండ్లయ్య,రాజాసాబ్, గిడ్డయ్యగౌడ్,చిట్యాల రామాంజినేయులు,వీరేష్,నాగేశ్వరరావు, సతీష్,సుధాకర్, చాంద్ భాష,వ్యవసాయ శాఖ సిబ్బంది రంగన్న,జయరాం,మల్లికార్జునలు పాల్గొన్నారు.

## పంచాయతీ వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వాలి

**దేవనకొండ,అక్టోబరు 7,ప్రభాతవార్త**
తెర్నేకల్ గ్రామ పంచాయతీ వర్కర్ల(పారిశుద్య కార్మికుల)కు కనీస వేతనాలు ఇవ్వాలని సిఐటియు మండల కార్యదర్శి అశోక్,వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు యూసుఫ్‌భాషలు డిమాండ్ చేశారు. సోమవారం ఈఓఆర్‌డిని కలిసి సమస్యను విన్నవించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత ఐదురోజులుగా విధులు బహిష్కరించి వేతనాల పెంపు కోసం అధికారులు,పాలకవర్గంకు పదేపదే విజ్ఞప్తి చేస్తున్నా కార్మికుల కష్టాలు పట్టించుకోవడం లేదని నెలకు రూ.6వేల వేతనంతో నేటి అవసరాలతో పెరిగిన ధరలతో ఎలా జీవనం సాగించాలని ఈఓఆర్‌డికి విన్నవించినట్లు తెలిపారు. కనీస వేతనం రూ.18వేలు డిమాండ్ ఉన్నా రూ.12వేలు అయినా నెలకు తమకు వేతనంగా ఇవ్వాలని అలాగే పారిశద్య పనులు చేస్తున్న మాకురక్షణ కిట్లు ఇవ్వాలన్నారు. నూనె,చెప్పులు,బట్టలు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుద్య కార్మికులు శాంతిరాజు,పులిరాజు,భార్గవ్,పెద్దయ్య,రాముడు,మధు,మండిగిరి రాముడు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తాం (వార్త ప్రభావం)

:-ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి

**మంత్రాలయం,అక్టోబర్ 7,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వగరూరు గ్రామంలో నిలిచిపోయిన అంగర్‌వాడి భవన నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి అన్నారు.సోమవారం ప్రభాతవార్తలో ప్రచురితమైన మధ్యలోనే నిలిచిపోయిన అంగన్‌వాడి భవన నిర్మాణ పనులు అనే శీర్షికపై స్పందించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రూ.3.5 లక్షలు గోల్‌మాల్ జరిగాయన్నది అవాస్తవమన్నారు.కేవలం సిమెంట్ స్టాకు లేకపోవడంతోనే ఈ పనులు ఆగాయన్నారు.ఇప్పటికే సిమెంటు కావాలని ప్రభుతానికి విన్నవించామన్నారు.సిమెంటు అందుబాటులోకి వచ్చిన వెంటనే పనులు ప్రారంభించి త్వరితగతిన భవన నిర్మాణాన్ని పూర్తిచేస్తామన్నారు.కాంట్రాక్టర్‌కు పనులు ప్రారంభించాలని కోరినట్లు తెలియజేశారు.కావున త్వరలోనే భవన నిర్మాణ పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

## కార్మికులను భయభ్రాంతులకు గురిచేయడం తగదు

**ఆదోని,అక్టోబరు 7,ప్రభాతవార్త**
కార్మికులను భయభ్రాంతులకు గురిచేయడం తగదని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు అజయ్‌బాబు,స్కూల్ స్లిపర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కల్లుబావి రాజులు అన్నారు. సోమవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ ఎం కృష్ణకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో స్కూల్ స్వీపర్స్(ఆయా)లుగా 34మంది కార్మికులు పనిచేస్తున్నారని వీరికి ఇవ్వవలసిన వేతనాలు సక్రమంగా అధికారులు ఇవ్వకపోగా అధికారులు చెబుతున్న మాటలు కార్మికులను భయభ్రాంతులకు గురిచేసేవిధంగా ఉండడం సరైంది కాదన్నారు. 30సం॥లుపైబడి కార్మికులు వారి వంశపారంపర్యంగా కుటుంబాలు ఆ స్కూల్స్‌పైనే ఆధారపడి చాలీచాలని వేతనాలతో జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ఈ నెల 12వ తేదీన విజయదశమి పండుగకు కార్మికులకు పస్తులు తప్పేటట్లు లేవన్నారు. కావున కార్మికులకు బకాయి ఉన్న 2నెలల వేతనాలను ఇప్పించాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## సబ్సీడీ శనగలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

:- మాజీ జడ్‌పిటిసి సభ్యులు మీనాక్షినాయుడు

**చిప్పగిరి, అక్టోబరు 7,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సీడీ కింద అందచేసే శనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జడ్‌పిటిసిల సంఘం మాజీ అధ్యక్షుడు,చిప్పగిరి మండల మాజీ జడ్‌పిటిసి సభ్యులు ఏరూరు మీనాక్షినాయుడు పేర్కొన్నారు. సోమవారం ఏరూరులో అగ్రికల్చరల్ అసిస్టెంట్ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో సబ్సీడీ శనగలను రైతులకు పంపిణీ చేశారు. ప్రభుత్వం క్వింటం రూ.7,050లకు అందచేస్తున్నట్లు తెలిపారు. ప్రతి రైతు సద్వినియోగం చేసుకుని విత్తనాలను తీసుకోవాలన్నారు. బ్లాక్ మార్కెట్‌లో ఎక్కువ ధరలకు కొని రైతులు నష్టపోవద్దని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతు సంక్షేమానికి పెద్దపీఠ వేస్తున్నాడని కొనియాడారు. రైతులు ఎవ్వరు అధైర్య పడవద్దని ప్రతి రైతుకు శనగలు అందచేసే బాధ్యత టిడిపి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. అనంతరం సబ్సీడీ శనగలను రైతులకు వారు అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు నరసింహులు,టిడిపి నాయకులు మిరపకాయల చంద్ర,వైసిపి నాయకులు సైనాపతి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులుగా బాధ్యతలు స్వీకరణ

**తుగ్గలి,అక్టోబరు 7,ప్రభాతవార్త**
మండల పరిధిలోని జొన్నగిరి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా నారాయణస్వామి,పగిడిరాయి పంచాయతీ కార్యదర్శిగా రాజునాయక్‌లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పగడిరాయి పంచాయతీ అలాగే జొన్నగిరి ఇంచార్జ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న గోపాల్ పెండేకల్లుకు బదిలీ కావడంతో చిప్పగిరి మండలంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న నారాయణస్వామి జొన్నగిరికి,తుగ్గలి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న రాజునాయక్ పగిడిరాయిలకు సాధారణ బదిలీల్లో భాగంగా వచ్చారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామప్రజలు,సర్పంచ్,పంచాయతీ పాలకవర్గ సభ్యులు,సచివాలయ సిబ్బంది, ఉన్నతాధికారులందరి సహకారంతో శక్తివంచన లేకుండ కృషి చేస్తామని తెలిపారు. పంచాయతీ పరిధిలో ఏవైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే సమస్యల పరిష్కార మార్గానికి కృషి చేస్తామని వారన్నారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయం నందు ఎంపిపి అద్దంకి ఎర్రనాగప్పకు పుష్పగుచ్చం అందచేసి శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ హేమసుందర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.
టి సమస్య పరిష్కారమౌతుందనీ, ప్రజలకు ఇబ్బందిలేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేపడుతున్నామనీ గ్రామ సర్పంచ్ సుజాత తెలిపారు.

## శ్రీమహాచండి దేవిగా శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీదేవి

**నందికొట్కూరు,అక్టోబర్ 7,ప్రభాతవార్త:** దసరా ఉత్సవాలలో భాగంగా సోమవారం అయిదవ రోజు ప్రత్యేక అలంకారంలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరిదేవి అత్యంత వైభవ అలంకారంలో శ్రీమహాచండిదేవి గా భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషపూజలు, అభిషేకాలు, హోమాలు,కుంకుమార్చనలు జరిగాయి. సాయంత్రం ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నందికొట్కూరు సంస్థవారిచే ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, వాసవి మహిళా మండలి వారు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికులుగా చేతివృత్తిదారులకే అవకాశం కల్పించాలి

**పత్తికొండ,అక్టోబరు 7,ప్రభాతవార్త :** కల్లుగీత కార్మికులుగా చేతివృత్తిదారులకే అవకాశం కల్పించాలని చేతివృత్తిదారుల సమైక్య జిల్లా కార్యదర్శి ఎం కారన్న అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మద్యం విధానంపై సోమవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయం నందు ఎక్సైజ్ సిఐ విశ్వేశ్వరరావుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన గీత కార్మికులకు రిజర్వేషన్లు గౌడ కులాలను అదనంగా చేర్చారని దానివల్ల ఉన్నతస్థితిలో ఉన్న వారికి మద్యం పాలసీల్లో అవకాశం కల్పించి లేనివారిని నట్టేట ముంచినట్టుగా అవుతుందని అందుచేత గీత కార్మికులుగా గతంలో రిజిస్ట్రేషన్ పొందిన వారికి గీత కార్మికులుగా అవకాశం కల్పించి వారికి మద్యం దుకాణాలను కేటాయించాలని లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. చేతి వృత్తిదారుల సమైక్య జిల్లా సమావేశం నందు పలు తీర్మాణాలలో భాగంగా చేతివృత్తిదారులకు అవకాశాలపై పలు చర్చలు జరపడమైందని దానిలో ప్రధానంగా గీత కార్మికులకు అవకాశాలపై చేతి వృత్తిదారులకు అవకాశం కల్పించాలన్న విషయంపై తీవ్రంగా చర్చించడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చేతి వృత్తిదారులకు నూతన మద్యం పాలసీ విధానంలో భాగంగా చేతివృత్తిదారులకు అవకాశం కల్పించాలన్న సంబంధిత ప్రభుత్వ కార్యాలయాల నందు వినతిపత్రాలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు పెద్దఈరన్న,సిపిఐ నాయకులు సిద్దు,వికె నగర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నిధులు వెనక్కి ఇవ్వకుండానే.. సస్పెన్షన్ ఎంఈవోకు పోస్టింగ్..!

- విద్యార్థుల కిట్ల రవాణా భత్యం నిధులు దుర్వినియోగంపై సస్పెండ్..
- నిధులు చెల్లించకుండానే ప్రొసిడింగ్ ఆర్డర్ జారీ..
- సస్పెండ్ అయిన కోసిగి ఎంఈవో-2ను చిప్పగిరి ఆర్డర్స్..
- దుర్వినియోగ నిధులు రికవరి చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్..

**కోసిగి, అక్టోబరు 7, ప్రభాతవార్త**

ప్రభుత్వం విద్యార్థులకు అందించిన విద్యా సామాగ్రిని ఆయా పాఠశాలలకు పంపించేందుకు విడుదల చేసిన విద్యార్థి కిట్ల రవాణాభత్యంను ఉపాధ్యాయులకు చెల్లించకపోవడంతో విచారణ చేసిన జిల్లావిద్యాధికారి ఎంఈవో-2 నాగేశప్పను గత నెలన్నర క్రితం సస్పెండ్ చేసారు.. కాగా ఈ నిధులు ఇంకా చెల్లించకుండానే ఎంఈవో-2 నాగేశప్పకు చిప్పగిరి మండల ఎంఈవో-2గా పోస్టింగ్ఇచ్చినట్లు సమాచారం..అయితే దుర్వినియోగం చేసిన నిధులను రికవరి చేయకుండానే ఎలా సెస్పెన్షన్ ఎత్తి వేస్తారని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి..గతంలో కోసిగి మండలంలో ఎంఈవో-2గా విధులు నిర్వర్తిస్తున్న నాగేశప్ప ప్రభుత్వం అందించినరవాణా భత్యాన్ని, ప్రైవేట్ కళాశాల విద్యార్థులు చేసిన సీస్ సర్వే నిధులను వారికి చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవరించడంతో పాటు అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి.. దీంతో సమగ్ర విచారణ చేసిన జిల్లా విద్యాధికారి శామ్యుల్ నివేధికల ఆధారంగా ఎంఈవో-2ను సెస్పెండ్ చేయడం జరిగింది.. అయినప్పటికి ఉపాధ్యాయులకు రావల్సి న రవాణా భత్యంను ఇంకాఇవ్వకుండా తనవద్దనే ఉంచుకున్నారు..దీనికి తోడు ప్రైవేట్ కళాశాల విద్యార్థులకు అందించాల్సి న మరో నిదులను కూడా వారికిఇవ వ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరుగుతోంది..రవాణా భత్యం కింద మండలానికి సుమారు రూ.2లక్షల, 26వేల నగదును అందించింది.. అయితే వీటిని అందించే విషయంలో ఉపాధ్యాయులను వేదించడంతో పాటు సర్వే చేసిన విద్యార్థులకుససేమిరా అంటూ కాలం గడపడం జరిగింది.. ఈ నేపథ్యంలో ఆ నిధులను చెల్లించకుండానే ఎంఈవో-2 కు సస్పెండ్ను ఎత్తివేసిచిప్పగిరి మండలానికి ప్రొసిడింగ్ ఆర్డర్ జారీ చేయడం జరిగినట్లు తెలుస్తోంది..కాగా నిధుల దుర్వినియోగంపై ఆరోపణలుఎదుర్కొంటున్న అధికారికి ఎలా రీ పోస్టింగ్లు ఇస్తారని, రవాణా భత్యంను



ఇప్పించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు..

**నిధులు రికవరి చేసి తర్వాతేనే పోస్టింగ్ ఇవ్వాలి:- ఎఐఎస్ఎఫ్**

ఉపాధ్యాయులకు రావాల్సి న రవాణా భత యం నిధులు, సర్వే చేసిన ప్రైవేట్ కాలేజి విద్యార్థులకు రావాల్సి న నిధులను రికవరిచేస్తేనే ఎంఈవో-2కు పోస్టింగ్ ఇవ్వాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈరేష్ డిమాండ్ చేసారు..ప్రభుత్వం నుండి విడుదల అయిన నిధులు మొత్తం అవకతవకలు చేయడంతో డీఈవో సస్పెండ్ చేసి ఆ నిదులు తిరిగి చెల్లించకుండానే వేరే మండలానికి పోస్టింగ్ ఇవ్వడం మంచి పద్దతి కాదన్నారు.. దుర్వినియోగం చేసిన నిధులు పూర్తిగా రికవరి చేసుకుని రవాణా భత్యంతో పాటు సీస్ నిధులు అందించేలా చర్యలు తీసుకోవాలి.. లేని పక్షంలో జిల్లా విద్యాధికారి నిర్ణయాన్ని నిరసిస్తూ విద్యార్థులతో కలసి ఆందోళన చేయడంతో పాటు డీఈవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఈరేష్ హెచ్చరించారు..

# పిర్యాదులు పునరావృతం కాకుండా చేయండి



**: విచారణ జరిపి చట్టం పరిదిలో న్యాయం చేయండి**

**నంద్యాల, అక్టోబరు 7, ప్రభాతవార్తప్రతినిధి**

వంప్రభుత్వం సమస్యలున్న వారిని అదుకునేందుకు ఏర్పాట్లు చేసిన ప్రజా సమస్యల పరిస్కార వేదికలో వచ్చిన పిర్యాదులు పునరావృతము కాకుండా చేసి విచారణ జరిపిన చట్టం పరిదిలో న్యాయం చేయాలని జిల్లా యస్పి అదిరాజ్ సింగ్ రాణా పోలీసు అదికారులను అదేశించారు.సోమవారము బొమ్మల సత్రము వద్ద గత జిల్లా పోలీసు కార్యాలయలంలో ప్రజా సమస్యల పరిస్కార వేదిక (పబ్లిక్ గ్రీవున్సు రెడ్రసల్ సిస్టం) కార్యక్రమం జిల్లా యస్పని అదిరాజ్ సింగ్ రానా నిర్వహించారు.ఇందులో 86 పర్యాదులు అందాయని చెప్పారు. ఈసందర్బమగూ యస్పని మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విదముగా చర్యలు తీసుకుంటుమన్నారు. చట్ట పరిదిలో చట్టంపరంగా ఉన్న సమస్యలకు తొణమే పరిస్కారం చూపాలని పిర్యాదులను మళ్లీ పునరావృతము కాకుండా చూడాలని పిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగ వ్యవహరించరాదని సంబందిత అదికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి చట్ట పరిదిలో పిర్యాదాదారులు సమస్యలను సత్వరమే పరిస్కరించాలని అదేశించారు. దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీసు కార్యాలయాలనికి రాలేని వారుప్రతి సోమవారము మీకు దగ్గరలోని పోలీసుస్టేషన్, సర్కిల్అఫీసు, డియస్పి కార్యాలయాల్లో జరిగే ప్రజా సమస్యల పరిసా ర్కర వేఇక కార్యక్రమంలో పిర్యాదు చేయవచ్చుని వాటిని కూడా పిజిఅర్యస్ పిర్యాదులుగనే పరిగనించి సకాలంఒ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా యస్పి చెప్పారు.ఈకార య్రక్రమంలో జిల్లా యస్నితో పాటు అడిషనల యస్ని యన్ యుగవధర్బాబు పాల్గొన్నారు.

## సంగమేశ్వర సమీపంలో..



## తెలంగాణ పర్యాటక బోటు

**కొత్తపల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్తః** సప్తనదుల సంగమేశ్వరం సమీపంలో కృష్ణానదిలో తెలంగాణ పర్యాటకశాఖ ఏర్పాటు చేసిన బోటు విహరించింది. దసరా సెలవుల సందర్భంగా పర్యాటకులకు ఏర్పాటు చేసిన బోటింగ్తో భక్తులు కృష్ణానదిలో సంగమేశ్వరం గర్భాలయ సమీపంలో విహరిస్తున్నారు. సంగమేశ్వరం ప్రాంతంలో పర్యాటకుల కోసం బోటింగ్ ఏర్పాటు చేయాలని ఏపీ పర్యాటకులు కోరుతున్నారు.

## ప్రమాదవశాత్తు పత్తిదగ్ధం

:-కాలిపోయిన ఐదు క్వింటాళ్ళ పత్తి

:-రూ.50 వేలు ఆస్థినష్టం

:-ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతు



**మాధవరం(మంత్రాలయం), అక్టోబర్ 7, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ప్రమాదవశాత్తు పత్తి దగ్ధమైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది.సుమారు ఐదు క్వింటాళ్ళ పత్తి కాలిపోగా రూ.50 వేలు ఆస్థినష్టం సంభవించింది. వివరాల మేరకు గ్రామానికి చెందిన ఎర్రన్న చిన్నయేసేబు అనేరైతు తనకున్న పొలంలో పత్తిపంటను సాగుచేశాడు.పత్తిని తమ ఇంటిపై నిల్వఉంచాడు.అయితే మధ్యాహ్న సమయంలో విద్యుత్వైరు తగిలి విద్యుత్షాక్తో పత్తికి మంటలు వ్యాపించాయి.ఇందులో ఐదు క్వింటాళ్ళ పత్తి పూర్తిగా కాలిపోయింది.ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి అగ్నికి అహుతి కావడంతో రైతుతీవ్ర ఆవేదన చెందాడు.ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని రైతు కోరుతున్నాడు.

## ప్రజాసమస్యలు వేగవంతంగా పరిష్కరించాలి

- సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**ఆదోని, అక్టోబరు 7, ప్రభాతవార్త**

ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు వేగవంతంగా పరిష్కరించాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం-పిజిఆర్ఎస్ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్లోని ఆయా మండలాల నుంచి ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువులోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండ చూడాలన్నారు. వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండ అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్స్ శ్రీనివాసరాజు,వేణు సూర్య,డిఎల్పిఓ నూర్జహాన్,ఆర్డబ్ల్యుఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మజ,గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్కందమాత శాకాంబరి అలకారంలో అమ్మవారు

**మిడుతూరు, అక్టోబర్07, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన మిడు తూరులోని శ్రీ వాసవీ కన్య కాపరమేశ్వరి దేవాలయంలో దసరా శరన్నవరాత్రుల పురస్కరించుకుని సోమవారం స్కందమాత శాకాంబరి అలంకారంలో కొలువుదీరారు. అమ్మవారికి భక్తులు భక్తిశ్రద్ధ లతో పూజలు చేసి మొక్కులు చెలిల ంచుకున్నారు. దేవాల యంలో కొలువైన అమ్మవారికి అభిషేకంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గ్రామంలో నవదుర్గ మాతల ప్రతిమలను ఊరేగింపుగా వీధుల్లో తిరుగుతూ దేవాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ భూమా కృష్ణమోహన్, దొంతు కృష్ణమూర్తి, సత్యమయ్య, రోశయ్య, కటకం వెంకటేశ్వర్లు, దొంతు పరమయ్య, కాశయ్య, పాలయ్య, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# పేకాట క్లబ్లు అడిస్తున్న వారికి షాక్.. క్లబ్లు..మూత..!?

**నంద్యాల, అక్టోబరు 7, ప్రభాతవార్తప్రతినిధి**

రాష్ట్రంలో వైసిపి పాలనలోగతంలో ఉన్న పేకాట క్లబ్లపై కఠిన వైఖరి అవలంబించడముతో 5 సంవత్సరాల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్లబ్లన్నింటిని మూత వేయించారు కూటమి ప్రభుత వ్వలో అయిన క్లబ్లు తెరిపించాలని కొందరి వత్తి మేరకు క్లబ్లు ప్రారంబం కావడము విమర్శలను మూట కట్టుకోవడముతో వాటిని వెంటనే బంద్ చేయాలని ముఖ్యమంత్రి షాక్ ఇచ్చారు. దీనితో అదికార పార్టి శాసన సభ్యులకు బారీగా గండి పడినట్లు సమాచారము.రాష్ట్రంలో ఉన్న పేకాట క్లబ్లో కూటమి ప్రభుత్వం రాగనే మూతపడిన అన్ని కూడా వెలశాయి అవి కూడా టిడిపి సానుబూతి పరులవే అదికముగా వెలశాయి.ప్రభుత్వం వచ్చిన పిదప వాటికి లైసన్సులు జారీ చేయడముతో అన్ని తిరిగి వెలశాయి.అయితే మహిళల నుండి తీ వ్ర విమర్శలు మూటకట్టుకోవడముతో వాటిని ముఖ్యమంత్రి రద్దు చేస్తు వాటిని నిర్వహించే శాసన సభ్యులకు షాక్ ఇచ్చారు. దీనితో వారిక కోట్ల మేర నష్టాము వాటిలినట్లు సమాచారము.కొన్నేల్ల పాటు ముఖ్యమైన క్లబ్లలో ఒల పేకాట పూరి ్తగా నిలిచి పోయింది. దీనితో కొన్ని కుటుంబాలు ప్రశాంతముగ ఖుఊపిర పీల్చుకున్నారు.ఈ సారి కూటమి ప్రభుత్వం అదికారములోకి వచ్చాక గత ప్రభుత్వ హయాంలో పేకాటా క్లబ్ రద్దును కొంత మంది ఎమె ్మల్ల వత్తిళ్లతో అయిష్టగనే అనుమతిఇచ్చారు సియం చ్కంరదబాబు నాయుడు దీనితో కొందరు టిడిపి ఎంఎల్ఎలకు రోజు రూ లక్ష అదాయం వచ్చేదటా? తాను పేకాట క్లబ్లు కిచ్చిన అనుమతి వల్ల ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతుందని క్లబ్లకు ఇచ్చిన అనుమతిని రద్దు చేసి టిడిపి ఎమ్మెయల్ఎలకు షాక్ఇచ్చారటా? అ పేకాట క్లబ్ వల్ల కొందరు ఎమ్మెఎల్ఎకు రోజుకు లక్ష నెలకు 30లక్షలు ఏడాదికి మూడున్న రోటి అదాయం వచ్చేదటా సుమారు 25నుండి 30మంది టిడిపి ఎమ్మెయల్ఎలు 100 కోట్లు అదాయం కోల్పోయిఉంటారని అంటున్నారు. పేకాట క్లబ్ రద్దుతో స్పష్టమవుతోంది? ఇంటిలిజెన్సీ వర్గాలిచ్చిన నివేదిక పలువురు ముఖ్యవ్యక్తులు చ్చిన పిర్యాదుపై సియం చంద్రబాబు నాయుడు ఈ నిర్ణయం వల్ల కొందరు ఎమ్మెయల ఎలకు కోట్లల్లో నష్టము వాటిల్లినట్లు సమాచారము.అయితే ఎన్నో కుటుంబాలు సియం నిర్ణయాన్ని హర్శిస్తున్నాయి. ఈ పేకాట క్లబ్లు ఎవరెవరి ఎమ్మెయల్ఎలకు అదనపు అదాయం వస్తుందో వారి పూర్తి సమాచారము సియం తెప్పించుకున్నట్లు కూడా తెలిస్తోంది.తన సమాజిక వర్గానికి చెందిన మెజార్టి ఎమ్మెయల్ఎలుపేకాటా క్లబ్లను ప్రోత్సహించటము సియం వారిపై అగ్రమించి నట్లు తెలుస్తోంది? మొత్ ్తం మీద పేకాట క్లబ్బంద్ కావడము ఎంతో మంది మహిళలు సియంను హర్శిస్తున్నారు.

## సాగులో ఉన్న రైతులకే నగదు అందించాలి

- జిల్లా కలెక్టర్ను కోరిన నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్రెడ్డి
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కలెక్టర్కు వినతి



**గడివేముల, అక్టోబర్07, ప్రభాతవార్త;** నంద్యాలలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారిని వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్రెడ్డి కలిశారు. పలు సమస్యలపై విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒండుట్ల గ్రామంలో సర్వే నంబర్ 732 నుంచి 900 సర్వే నంబర్ గల పొలాలు సాగుబడిలో నిజమైన రైతులు ఉంటే వేరే వారికి భూమి డబ్బులు ఇస్తున్నారని, అలా జరగకుండా నిజమైన రైతులు ఎవరు సాగుబడిలో ఉంటే వారికే నగదును అందించాలని కలెక్టర్ను కోరారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ విచారణ చేపట్టి, అర్హులైన రైతులకు నగదును అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని పెసరవాయి, కరిమద్దెల గ్రామాల్లో వర్షాల కారణంగా వరి 22 ఎకరాలు, వంక వచ్చి నీట మునిగిపోయిందన్నారు. పెసరవాయి గ్రామంలో పొలంలో ఉన్న సోయాబీన్స్ 1100 క్వింటాళ్లు, కరిమద్దెల గ్రామంలో 680 క్వింటాళ్ల సోయా బీన్స్ భారీ వర్షాలకు కొటుట్కుఉపోయిందన్నారు. రైతులకు జరిగిన పంట నష్టం ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ఇప్పించేలా చర్యలు తీసుకోవలాని కలెక్టర్కు అర్జీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నష్టపోయిన రైతులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## పసిపిల్ల చావుతో జగన్ నీచరాజకీయం

-టిడిపి రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వర్రావు యాదవ్

**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 7, ప్రభాతవార్తః**



పసిపిల్ల చనిపోతే రాజకీయరంగు పులిమి తన స్వార్థరాజకీయాలకు వాడుకోవాలని చూసిన జగన్ నీకు సిగ్గు ఉందా అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వర్రావు ధ్వజమెత్తారు. సోమవారం జిల్లా టిడిపి కార్యాలయంలో ఏరా ్పటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం పుంగనూరులో ఏదో జరిగిందని చిన్నపిల్లపై కూడ శవ రాజకీయాలు చేసేందుకు చేపట్టిన పుంగనూరు పర్యటనను ఎందుకు రద్దుచేసుకున్నారని ప్రశ్నించారు. స్వార్థరాజకీయాలకు చేసిన కుట్రను తల్లిదండ్రులు తిప్పికొట్టారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్వచ్ఛమైన పాలన అందిస్తుంటే జగన్ మాత్రం అవగాహనలేని రాజకీయంతో ఆరోపణలు చేయడం నీచమైన సంస్కృతి అన్నారు. పుంగనూరుకు వచ్చివుంటే నీచమైన రాజకీయాలు చేస్తున్నందుకు తల్లిదండ్రులే ముఖంపై ఊసి మా పాపను అత్యాచారం చేసినారంటూ అపద్ధపు ఆరోపణలు ఎన్నియే ప్రభుత్వాన్ని, సిఎం చంద్రబాబునాయుడును అపవాది చేయడానికి సిగ్గుచేటు అన్నారు. కల్తీలడ్డు వ్యవహారంతో తను చేసిన అక్రమాలపై ప్రచారం జరుగుతుందే విషయాన్ని పక్కదారి పట్టి ్టంచేందుకు పసిపాపను అడ్డుపెట్టుకొని నీచ సంస్కృతికి తెగబడడం సరైన పద్దతి కాదన్నారు.

## అన్నపూర్ణేశ్వరిదేవి అలంకరణలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరిదేవి

**బనగానపల్లె, అక్టోబర్7, ప్రభాతవార్త:**




బనగానపల్లె పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఉదయం అమ్మవారిని ప్రాత:కాలం నందే మేల్కొపి ప్రాత:కాల అర్చన, అభిషేకాధి విశేష పూజలు నిర్వహించామన్నారు. అనంతరం అమ్మవారిని అన్నపూర్ణేశ్వరిదేవి అలంకారంలో అందంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే అమ్మవారికి వేదపారాణయం, కుంకుమార్చన, లలిత పారాయణం, మహామంగళహారతి తదితర కార య్రక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి మహిళా మండలి సభ్యులు, వాసవి క్లబ్, వనిత క్లబ్ సభ్యులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన వైసీపీ కార్పొరేటర్లు



**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 7, ప్రభాతవార్తః** కరూ ్నలు నియోజకవర్గంలోని 9, 12వ వార్డులకు చెందిన వైసీపీ కార్పొరేటర్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మంత్రి కార్యాలయంలో వీరు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి టీజీ భరత్ 9వ వార్డు కార్పొరేటర్ పుల్లమ్మ, 12వ వార్డు కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ అన్నెపోగు క్రాంతికుమార్లకు కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతుందన్న నమ్మకంతోనే వైసీపీని వీడి కార్పొరేటర్లు తమ పార్టీలోకి వస్తున్నట్లు చెప్పారు. కేవలం తనకు పేరు వస్తుందన్న ఉద్దేశ్యంతోనే వైసీపీ నేతలు కర్నూలు అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. పలువురు కార్పొరేటర్లు నిజ నిజాలు తెలుసుకొని తమ పార్టీలోకి చేరుతున్నట్లు తెలిపారు. రానున్న ఐదేళ్ళల్లో కర్నూలు రూపురేఖలు మార్చేందుకు కృషిచేస్తానని మంత్రి అన్నారు. అనంతరం పార్టీలోకి చేరిన కార్పొరేటర్లు మాట్లాడుతూ వార్డుల్లో అభివృద్ధి మంత్రి టీజీ భరత్తోనే సాధ్యమవుతుందన్నారు. కర్నూలును అభివృద్ధి చేయాలన్న తపన మంత్రి టీజీ భరత్కు ఉందన్నారు. ఆయన నాయకత్వలో పనిచేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. అందుకే వైసీపీని వీడి టిడిపిలో చేరుతున్నామన్నారు. పార్టీలో చేరినవారిలో నవీన్, ఆనంద్ తదితరులున్నారు.

## రైతుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తాం

-మంత్రి ఎన్ఎండీ.ఫరూక్



**నంద్యాల టెక్కె, 07 అక్టోబర్, ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నాయకత్వంలో రైతుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండీ.ఫరూక్ రైతులకు భరోసా ఇచ్చారు. నంద్యాల మండల వ్యవసాయ అధికారి ఇ.ప్రసాద్రావు ఆధ్వర్యంలో సోమవారం నంద్యాల టెక్కె మార్కెట్యార్డులో నిర్వహించిన రాయితీ శనగపప్పు విత్తనాల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ఎన్ఎండీ.ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ వ్యవసాయమే మన దేశానికి ముఖ్యమైన జీడీపీ వనరు అని రైతు బాగుంటేనే అందరూ బాగుంటారన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, వ్యక్తిగత యంత్ర పరికరాలు గురించి త్వరలో ముఖ్యమంత్రితో మాట్లాడి మంజూరు చేయిస్తామని తెలిపారు. మార్కెట్యార్డులో ఉన్న షాపులకు రైతులకు ఉపయోగపడే కార్యాలయాలను ప్రారంభించాలని అధికారులకు సూచించారు. వ్యవసాయాధికారులు మురళీకృష్ణ, రాజశేఖర్లు మాట్లాడుతూ నంద్యాల మండలానికి జేజీ 11రకం శనగ విత్తనాలు 186క్వింటాళ్లు కేటాయించడం జరిగిందని 25శాతం సబ్సిడీతో రైతులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. విత్తనాలు కావాల్సి న వారు సమీపంలోని రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకుని శనగ విత్తనాలు పొందవచ్చని తెలిపారు. అనంతరం ఆయా గ్రామాలకు చెందిన రైతులకు విత్తనాలను అందజేశారు. ఈకార్యక్రమంలో మార్క్ఫెడ్ సభ్యులు తులసిరెడ్డి, గోస్పాడు ఏఓ స్వప్నికా, ఏఈఓ మణిమోహన్రెడ్డితో పాటు గ్రామాల తెదేపా నాయకులు, రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలూరు అభివృద్ధికి సహకరించండి

- ఎమ్మెల్యే విరూపాక్షి



**ఆలూరు రూరల్, అక్టోబర్7, ప్రభాతవార్త:** ఆలూరు నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాను ఎమ్మెల్యే విరూపాక్షి కోరారు. సోమవారం కర్నూలు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన స్వర్ణాంధ్రా విజన్ సమీక్షలో ఎమ్మెల్యే విరూపాక్షి మాట్లాడుతూ ఆలూరు అభివృద్ధికి సహకారం అందించాలని వేదావతి, నగరడోణ ఏబిసి కెనాల్కు హంద్రీనీవా నుండి తూము ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అలాగే దేవరగట్టులో దసరా రోజు జరిగే బన్నీ ఉత్సవాలను అడ్డుపెట్టుకుని కొంత మంది కుట్రలు చేస్తున్నారని ఇదివరకే జిల్లా కలెక్టర్, ఎస్పీకి దృష్టికి తీసుకువెళ్లామన్నారు. అలాగే రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఆలూరులో అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయని కావునా జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఎమ్మెల్యే కోరారు.

# ప్రజలకు సుపరిపాలన అందించడమే సీఎం లక్ష్యం

- గోనెగండ్లలో ప్రజాదర్బార్

**గోనెగండ్ల అక్టోబరు 7 ప్రభాతవార్త**

ప్రజలకు సుపరిపాలన అందించడమే సీఎం చంద్రబాబు నాయుడి లక్ష్యం అని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో ప్రజాదర్బార్ కార్యక్రమంను ఎమ్మెలే బీవీ నిర్వహించారు.ఈసందర్భంగా మండల ప్రజల నుంచి పలు సమస్యలతో కూడిన వినతులను ఆయన స్వీకరించారు.ఆ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులతో కలసి కృషి చేస్తామన్నారు.ప్రజలకు సుపరిపాలనతో పాటు సత్వరన్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అందులో బాగంగానే ప్రజల సమస్యలను పరిష్కరించేందకు మండల స్థాయిలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మండలంలోని పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజల తమ సమస్యలను విన్నవించేందుకు వచ్చారు.ప్రజా వినతులను స్వీకరించిన ఎమ్మెల్యే బీవీ వాటిని పరిష్కరించేందుకు గాను సంబందింత అధికారులకు వినతులను అందజే శారు. వాటి సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహాశీల్ధార్ కుమారస్వామి,ఎంపీడీవో మణిమంజరి, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ శ్రీనివాసరెడ్డి,పీఆర్ఏఈ శివశంకర్,సీఐ గంగాధర్,పలు శాఖ అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



**రైతులకు సబ్సీడీ విత్తనాలు పంపిణీ-ః**

మండలంలోని రైతులకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి సబ్సీడీ కింద పంప్పుశనగ విత్తనాలను పంపిణీ చేశారు.బీసీ కాలనీలోని రైతు సేవా కేంద్రం దగ్గర ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.రబీ సీజన్లో ఈ పంట చలికి బాగా పండుతుందన్నారు.మండలంలకు 850 క్వింటాళ్ల విత్తనాలు విడుదల అయా ్యయని క్వింటం ధర రూ.9400 కాగా సబ్సీడీ రూ.2350పోగా మిగిలిన ధర రూ.7050ని చెల్లించాలని కోరారు.అరం ఎకరా ఉన్నవారికి 20కేజిల ప్యాకెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏడీఏ మహమ్మద్ ఖాద్రి,ఏవో హేమలత,సిబ్బంది టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.